ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 19, డిసెంబర్ 2022 | 16 పేజీలు



## ఘనంగా రామయ్య నిత్య కళ్యాణం





16లో...



# రంగంలోకి రిజిస్ట్రేషన్ శాఖ

సర్కార్‌కే
మస్కా కొట్టిన ఒక బడా రియల్టర్
బండారం నేడో రేపో బట్టబయలు కాబోతోంది.
నకిలీ ముద్రలతో ఫోర్జరీ సంతకాలతో వందలాది రిజిస్ట్రేషన్‌లు చేయించుకోవడాన్ని స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ సీరియస్‌గా పరిగణలోకి తీసుకుంది. వరంగల్ డీఐజీ స్థాయి అధికారి స్వయంగా తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించి అవి నకిలీవని తేలితే సీఐడీ స్థాయి విచారణ కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో వైపు ప్రభుత్వ భూములు, కాల్వ కబ్జాలతో పాటు ప్రభుత్వ యంత్రాంగానికి మాయని మచ్చగా మారిన నకిలీ డాక్యుమెంట్ల వ్యవహారం కూడా వెలుగులోకి రావడంతో జిల్లా అధికార యంత్రాంగం ఎట్టకేలకు కదిలింది. గతంలో ఇక్కడ కార్యదర్శిగా పనిచేసిన నాగరాజుకు పిలుపు వెళ్లగా అతడు వచ్చాక సంతకాల పరిశీలన జరగనున్నట్లు తెలుస్తోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

వివరాలు 2లో..

- నకిలీ ముద్రలపై వరంగల్ డీఐజీ ఆరా
- నకిలీవని తేలితే రిజిస్ట్రేషన్ రద్దే?
- ఎట్టకేలకు కదిలిన జిల్లా అధికార యంత్రాంగం
- అప్పటి ఏదులాపురం కార్యదర్శి నాగరాజుకు పిలుపు
- సంతకాలు పరిశీలించాక చట్టపరంగా అడుగులు
- గ్రీన్ బెల్ట్‌కు మినహాయింపులపైనా అధికారులపై ఫిర్యాదులు
- ఆరు వెంచర్లలో అంగుళం కూడా ముట్టని అధికారులు
- ఆ వెంచర్లన్నీ ఆంధ్రా రియల్టర్‌విగా ఆరోపణలు






16 లో..

# నేడు భద్రాద్రి.. స్వచ్ఛంద బంద్

## అఖిలపక్షం పిలుపు

భద్రాచలం,ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 45కు నిరసనగా భద్రాచలం పట్టణం నేడు స్వచ్ఛంద బంద్‌కు పూనుకుంది. భద్రాచలంను మూడు ముక్కలుగా విడకొట్టవద్దని, ఒకే భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీగానే పరిగణించాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు. ఈ మేరకు అఖిలపక్షం కూడా జీవో నెంబర్ 45ను తీవ్రంగా ఖండిస్తుంది. కాంగ్రెస్, సీపీఐ, సీపీయం,బిజేపీల ఆధ్వర్యంలో నేడు భద్రాద్రి స్వచ్ఛందబంద్‌కై పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల రుణం తీర్చుకుంటా

- కొత్త ఏడాదిలో మీ కోరిక తీరుతుంది
- ఖమ్మంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి రోల్ మోడల్‌గా నిలుస్తా
- ఎమ్మెల్యేలతో కూర్చుని అన్ని నియోజకవర్గాల్లోను కేటాయింపునకు కృషి
- టీఆర్ఎస్‌కు టీజేఎఫ్‌తో పేగుబంధం
- టీయూడబ్ల్యూజే 3వ మహాసభలో మంత్రి అజయ్
- ఖమ్మం ప్రెస్‌క్లబ్‌కు రూ.40లక్షల నిధులు ప్రకటించిన ప్రజా ప్రతినిధులు

ఖమ్మం, డిసెంబర్ 18, ప్రభాతవార్త
జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపును నూతన సంవత్సరంలో పూర్తి చేసి జర్నలిస్టుల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఉద్ఘాటించారు. జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించి జన్మ సార్థకం చేసుకుంటానని ప్రకటించారు. ఆదివారం ఖమ్మంలోని ఎస్సార్ గార్డెన్‌లో జరిగిన టీయూడబ్ల్యూజే మూడో మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది



2లో...

# రంగంలోకి రిజిస్ట్రేషన్ శాఖ

(మొదటి పేజీ తరువాయి..)

సర్కార్ భూములు ఫలహారమవుతున్నా, కాలువలు సైతం కబ్జాలకు గురైనా చివరకు నకిలీ ముద్రలు ఫోర్జరీ సంతకాలు రాజ్యమేలుతున్నా స్పందించని ఖమ్మం రూరల్ మండలం అధికారులకు ఇప్పుడు ముచ్చెమటలు పడుతున్నాయి. ఫోర్జరీ సంతకాల వ్యవహారాలతోపాటు ప్రభుత్వ భూములకు ఎన్‌వోసీలు ఇచ్చిన వ్యవహారం అధికారుల మెడకు చుట్టుకోబోతుంది. ముఖ్యంగా ఏదులాపురం గ్రామ కార్యదర్శి పేరుతో ఫోర్జరీ సంతకాలు, నకిలీ ముద్రలు సృష్టించి భారీగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఈ వ్యవహారంలో ఉన్నత స్థాయి విచారణ దిశగా అధికారుల అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా మిగిలిన శాఖల మాట ఎలా ఉన్న నకిలీ ముద్రలతో ఫోర్జరీ సంతకాలతో తమ శాఖను మోసగించడాన్ని స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ తీవ్రంగా పరిగణలోకి తీసుకుంది.

ఈ వ్యవహారంపై సంబంధిత శాఖ డీఐజీ విచారణకు రానున్నట్లు తెలుస్తోంది. స్టాంప్ అండ్ రెవెన్యూ శాఖలో చిన్న తప్పిదాన్ని కూడా సిరియస్‌గా తీసుకుంటున్న ఆ శాఖ ఫోర్జరీ డాక్యూమెంట్ వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ దిశగా వెళ్లనున్నట్లు సమాచారం. నకిలీ డాక్యూమెంట్స్ ద్వారా జరిగిన రిజిస్ట్రేషన్లు రద్దు చేసే అధికారం ఉండటంతో ఈ విషయంలో ఆ శాఖ ఉన్నతాధికారుల చర్యలెలా ఉంటాయన్నది వేచి చూడాల్సి ఉంది. అది అలా ఉండగా చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా ఖమ్మం రూరల్ మండలం అధికారులు ఎట్టకేలకు కళ్లు తెరిచారు. ఫోర్జరీ సంతకాల వ్యవహారం ఇప్పుడు జిల్లాను దాటి రాజధాని వరకూ వెళ్లడంతో ఈ కళంకాన్ని కడిగేసుకునేందుకు నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించారు. ఏదులాపురం గ్రామ పంచాయతీలో గతంలో కార్యదర్శిగా పని చేసిన నాగరాజు పేరు మీదే నకిలీ ముద్రలు డాక్యూమెంట్స్ ఫోర్జరీ జరగడంతో అతన్ని రావాల్సిందిగా కబురు చేసినట్టు ఎంపీడీవో అశోక్ ప్రభాతవార్తకు తెలపగా అధికారుల నుంచి తనకు ఎలాంటి పిలుపూ రాలేదని రియల్టర్ సృష్టించిన డాక్యూమెంట్‌లో సంతకం మాత్రం తనది కాదని నాగరాజు ప్రభాతవార్తకు తెలిపారు. కాగా నాగరాజును పిలిపించడం ద్వారా అతని సంతకాలు పరిశీలించిన తర్వాతే చట్టపరమైన చర్యలకు ఉపగ్రమించాలని స్థానిక అధికారులు భావిస్తున్నారు. నేడో రేపో ఈ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం అప్పటి కార్యదర్శి నాగరాజుతోనే పోలీసులకు ఫిర్యాదు చేయించినట్టు తెలుస్తోంది.

### గ్రీన్‌బెల్ట్ మినహాయింపులపై ఫిర్యాదులు

ప్రైవేట్ వెంచర్‌లో గ్రీన్‌బెల్ట్ ఏర్పాటు విషయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ సీరియస్‌గా వ్యవహరిస్తున్నారు. పాత,కొత్తలతో సంబంధం లేకుండా గ్రీన్‌బెల్ట్ ఏర్పాటుపై కాస్త కఠినంగానే వ్యవహరిస్తున్నారు. అయితే ఖమ్మం రూరల్ మండలంలో ఓ బడా రియల్టర్‌కు చెందిన ఆరు వెంచర్లలో ఒక అంగుళం కూడా గ్రీన్‌బెల్ట్‌కు కేటాయించకపోయినా కలెక్టర్‌కు స్థానిక అధికారులు ఈ విషయంలో కనీస సమాచారం ఇవ్వలేదని సమాచారం. గ్రీన్‌బెల్ట్ ఏర్పాటు విషయాన్ని కలెక్టర్ ప్రధాన అంశంగా పరిగణిస్తున్న క్రమంలో ఒక రియల్టర్‌కు మాత్రం ఎందుకు మినహాయింపు ఇచ్చారో తెలియాల్సి ఉంది. ముఖ్యంగా రాఘవేంద్రనగర్ సింహాద్రి నగర్, సూర్య నగర్, ఆదిత్య నగర్, శ్రీరాం నగర్, లక్ష్మిగాయత్రి నగర్, వెంచర్‌లో గ్రీన్‌బెల్ట్ నిబంధనలు ఏమాత్రం పాటించలేదనే ఆరోపణలు ఉన్నాయి. అయితే కలెక్టర్ ఆదేశాలతో అన్ని వెంచర్ల పై గ్రీన్ బెల్ట్ విషయంలో కఠినంగా వ్యవహరించిన స్థానిక అధికారులు సంబంధిత వెంచర్లకు ఎందుకు మినహాయింపు ఇచ్చారో తెలియాల్సి ఉంది.

# పడిపూజ మహోత్సవం

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ దంపతుల ఆధ్వర్యంలో పిన్నవారి వీధిలో గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శ్రీ అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి, స్థానిక కార్పోరేటర్ గందె కల్పన నవీన్ దంపతులు కలిసి అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించగా అయ్యప్ప నామ స్మరణలతో భక్తి పారవశ్యంలో అయ్యప్ప స్వాములు భజనలు, పాటలతో ప్రాంగణం దద్దరిల్లింది. అనంతరం అయ్యప్ప స్వాములకు పలు రకాల పిండి వంటలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గందె కల్పన నవీన్ గుప్తా మాట్లాడుతూ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నామన్నారు. అలాగే అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఇంత వైభవంగా జరగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అలాగే గురుస్వాములు, అయ్యప్ప స్వాములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సుమన్ శర్మ, కార్పోరేటర్లు ముష్కమల్ల అరుణ సుధాకర్, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ స్వామి గౌడ్, రాష్ట్ర నాయకులుచింతాకుల సునీల్ కుమార్, గురుస్వాములు, ముఖ్యనాయకులు కొలిపాక శ్రీనాథ్, ఆకుతోట సంజు, దయాసాగర్, సంతోష్‌గౌడ్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రుణం తీర్చుకుంటా




(మొదటి పేజీ తరువాయి..)

జర్నలిస్టుల కోసం వంద డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మాణం అవుతున్నాయని, మరో వంద ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు ప్రయత్నం చేస్తున్నానని పేర్కొన్నారు. ఖమ్మంలో ఇళ్ల స్థలాలను కేటాయించి రోల్ మోడల్‌గా నిలుస్తానని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు కూడా ఈ సమస్యను తమ సమస్యగా భుజాన వేసుకుని పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల ఈ ప్రధాన సమస్య పరిష్కారంపై తాను ఎమ్మెల్యేలందరికీ దిక్సూచిగా నిలుస్తానని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ఇళ్ల స్థలాల కేటాయింపు మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సమక్షంలోనే జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమస్య తన కోరికగా అభివర్ణించిని మంత్రి ఇళ్ల స్థలాలను కేటాయించి జన్మ సార్థకం చేసుకుంటానని పేర్కొన్నారు.

టీయూడబ్ల్యూజేకు టీఆర్‌ఎస్‌తో పేగుబంధం ఉన్నదని మంత్రి అజయ్‌కుమార్ అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో తెలంగాణ సారధి కేసీఆర్‌కు టీయూడబ్ల్యూజే బాసటగా నిలిచిందని గుర్తు చేశారు. ఆ సమయంలో కేసీఆర్‌తో కలిసి పోరాడిన అతికొద్ది మంది ప్రముఖుల్లో అల్లం నారాయణ ఒకరని పేర్కొన్నారు.

### పోరాడి సాధించుకుందాం : అల్లం నారాయణ

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు సమస్య తీవ్రమైనదని, ఇంకా అనేక సమస్యలను పోరాడి సాధించుకుందామని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ఇళ్ల స్థలాల కేటాయింపు ఒకటే కాదని ఎన్నో సమస్యలను సాధించుకున్న ఘనత టీయూడబ్ల్యూజే యూనియన్‌కు ఉందని ఉద్ఘాటించారు. 2001లో తెలంగాణ జర్నలిస్టుల సంఘం ఏర్పడిందని తెలంగాణ ఏర్పడ్డాక కూడా తెలంగాణలో ఏకైక సంఘంగా నిలిచింది టీయూడబ్ల్యూజే మాత్రేమే అని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో మన యూనిన్ ఒక చుక్కానిగా నిలిచి సబ్బండ వర్ణాలను ముందుకు నడిపించిందని గుర్తు చేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను జర్నలిస్టుల ఎదుటికి తీసుకొచ్చినట్లు తెలిపారు. కరోనా కష్ట కాలంలో తెలంగాణలో నాలుగువేల మందికి రూ.7కోట్ల నిధిని పంపిణీ చేసి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నది మీడియా అకాడమీ అని గుర్తు చేశారు. దేశంలో మౌలిక తత్వాలను దెబ్బతీసే ఘోరమైన పరిస్థితులు నెలకొన్నాయని, ఒక విధంగా చెప్పాలంటే మనం అప్రకటిత ఎమర్జెన్సీని ఎదుర్కొంటున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో జర్నలిస్టులు మెలకువతో వ్యవహరించి అసాంఘిక శక్తుల కుట్రలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు.



### ఇళ్ల స్థలాల కేటాయింపు పెద్ద సమస్య ఏమీ కాదు : ఎంపీ వద్దిరాజు

జిల్లాలో ప్రధాన సమస్యగా జర్నలిస్టులు పరిగణిస్తున్న ఇళ్ల స్థలాల కేటాయింపు పెద్ద సమస్య ఏమీ కాదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరితో ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తే ఈ సమస్యకు పరిష్కార మార్గం లభిస్తుందని మంత్రి అజయ్‌కుమార్‌కు ఆయన సూచించారు. కొత్త సంవత్సరంలో ఇళ్ల స్థలాల కేటాయింపును జర్నలిస్టులకు కానుకగా అందివ్వాలని విజ్ఞప్తి చేశారు.

### నాలుగు స్తంభాల్లో జర్నలిస్టులే మూల స్తంభం : ఎంపీ నామా

ప్రజా స్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు మూల స్తంభంలాంటి వారని ఎంపీ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మీడియా ద్వారానే ఈ సమాజంలో అన్ని విషయాలు ప్రజల చెంతకు చేరుతున్నాయని, అలాంటి కీలక భూమిక వహిస్తున్న మీడియా మిత్రులు నీతి నిజాయితీలే ఆయుధాలుగా ధరించి ప్రజల పక్షాన నిలవాలని సూచించారు.

### మీ శీనన్న ఎప్పుడూ మీవెంటే : మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జర్నలిస్టులు ఎలాంటి ఆపదలో ఉన్నా మీ శీనన్న మీ వెంటే ఉంటాడని మాజా ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నిజాన్ని నిర్భయంగా బయటపెట్టే సమాజ సేవకులు జర్నలిస్టులని, అలాంటి జర్నలిస్టులకు శీనన్న ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తాడని తెలిపారు.

### ఆ సమస్యకు మీ వద్ద పరిష్కారం : జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి జిల్లా ప్రజా ప్రతినిధులే పరిష్కార మార్గం చూపాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నాడు ఆంధ్రా పాలకులతో కొట్లాడిన టీయూడబ్ల్యూజే జర్నలిస్టులు ఇప్పుడు సంక్షేమం కోసం కొట్లాడుతున్నారని చెప్పారు. జిల్లాలో 2000 సంవత్సరం తర్వాత ఇప్పటి వరకు ఇళ్ల స్థలాల కేటాయింపు జరగలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అత్యంత సన్నిహితులుగా ఉన్న మంత్రి అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్రలు ఈ సమస్యను తమ సమస్యగా భావించి సీఎంతో కొట్లాడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లాలోని దళిత జర్నలిస్టులకు దళితబంధు వర్తింపజేసి వారి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి నిధులను కేటాయించాలని, హెల్త్ కార్డుల సమస్యను కూడా పరిష్కరించాలని సూచించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకత్వాలని బలహీనపరచాలని కొందరు తీవ్ర స్థాయిలో కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ప్రయత్నాలు సూర్యుడిపై ఉమ్మి వేయడం లాంటివేనని హితవుపలికారు.

### కార్పొరేట్ చేతుల్లో మీడియా : ఎమ్మెల్సీ తాతా మధు

దేశంలో అవాంఛనీయ పోకడ కొనసాగుతుందని, ప్రస్తుతం మీడియా కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయిందని ఎమ్మెల్సీ తాత మధు పేర్కొన్నారు. జర్నలిస్టులు నీతి, నిజాయితీగా వ్యవహరిస్తూ సమాజ ఉద్ధరణకు పాటుపడుతున్నప్పటికీ కొన్ని యాజమాన్యాలు కార్పొరేట్ చేతిలోకి వెళ్లి ప్రజా స్వామ్య వ్యవస్థనే ప్రశ్నార్థకంగా మార్చాయాని వాపోయారు. జర్నలిస్టు మిత్రులు అలాంటి పోకడలకు తలొగ్గకుండా ప్రజా పక్షాన నిలవాలని సూచిచారు.

### నూతన ప్రెస్‌క్లబ్‌కు రూ.40లక్షల నిధులు

ఖమ్మంలో నూతన ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు విరివిగా తమ నిధులను కేటాయించారు. మంత్రి అజయ్‌కుమార్ రూ.10లక్షల నిధులను కేటాయించగా, ఎంపీ నామా నాగేశ్వరరావు రూ.10లక్షలు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.10లక్షలు, ఎమ్మెల్సీ తాతా మధు మరో రూ.10లక్షలు కేటాయించారు.

ఈ మహాసభలో ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు, ఖమ్మం నగర మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మిప్రసన్న, టెన్జు రాష్ట్ర అధ్యక్షులు ఇస్మాయిల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల కళ్యాణ్ చక్రవర్తి, రమణ కుమార్, కవిత విద్యా సంస్థల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, న్యూడెమొక్రసీ ప్రజాపంథా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు రంగారావు, యూనియన్ జిల్లా నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, ప్రశాంత్‌రెడ్డి, రామకృష్ణ, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలమందల జగదీశ్, తోట కిరణ్, దానకర్ణ ప్రేమ్ చంద్, వినోద్, రాజేష్, బాలయోగి తదితరులు పాల్గొన్నారు.




# మణుగూరు నుండి భీమడోలుకు బస్సు సర్వీసు

**-మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:* ఈ నెల 19 నుంచి మణుగూరు నుండి భీమడోలుకు కొత్త బస్సు సర్వీసు ప్రారంభించనున్నట్లు మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ప్రతి రోజు మధ్యాహ్నం మణుగూరు సురక్షా బస్టాండ్ నుండి ఒంటి గంటకు బయలుదేరి భద్రాచలం, పాల్వంచ, దమ్మపేట, చింతలపూడి, ద్వారకతిరుమల మీదుగా సాయంత్రం 7:25 నిమిషాలకు భీమడోలు చేరుకుంటుందని అన్నారు. అనంతరం మరునాడు తెల్లవారుజామున 5 గంటలకు భీమడోలులో బయలుదేరి ఉదయం 11 గంటలకు మణుగూరు చేరుకుంటుందని అన్నారు. కొత్త సర్వీసు నడిపేందుకు ప్రణాళిక, రూట్ మ్యాప్ తయారు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు కొత్త సర్వీసులు ఉపయోగించుకుని ఆదరించాలని ఆయన తెలిపారు.

## మణుగూరు ముదిరాజ్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా కురం శ్రీను, పి.వెంకటేశ్వర్లు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:*



మణుగూరు ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా కురం శ్రీను, ఉపాధ్యక్షులుగా కురం రవి, కార్యదర్శిగా పొన్నెబోయిన వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఐతనబోయిన రమేష్, సహాయ కార్యదర్శులుగా దంతాల శ్రీనివాస్, కురం ఉపేందర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన యూత్ కమిటీ అధ్యక్షులుగా పేర్ల వీరన్న, ఉపాధ్యక్షులుగా తోడేటి వీరభద్రం, కార్యదర్శిగా ఐతనబోయిన సతీష్, సహాయ కార్యదర్శులుగా బోళ్ల సాంబశివరావు, కురం వీరన్న, పిట్టల సాంబశివరావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని, ముదిరాజ్‌లను బీసీ(డి) నుండి బీసీ (ఏ)లోకి మార్చే వరకు దశల వారిగా ప్రభుత్వంపై పోరాడుతామని వారు అన్నారు.

## పెరిక సంఘం భవన నిర్మాణానికి రూ.50లక్షల నిధుల పట్ల హర్షం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:* మణుగూరు మండల కేంద్రంలో పెరిక సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కేటాయించడం పట్ల మండల పెరిక సంఘం నాయకులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పెరిక సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొమ్మ మధుసూదన్‌రావు, మండల అధ్యక్షులు చిట్టి మల్లేష్, కార్యనిర్వహక అధ్యక్షులు అటిక భిక్షం, బొలిశెట్టి గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి రామినేని ప్రసాద్, కార్యదర్శి ఆకుల మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## పెరిక భవన్ మంజూరుపై

**రేగాకు కృతజ్ఞతలు తెలిపిన మండల పెరిక సంఘం**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



పురగిరిక్షత్రియ సంఘం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందలో భాగంగా పినపాక నియోజక వర్గంలో ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చొరవతో 50 లక్షల రూపాయలతో పెరిక సంఘం భవనం మంజూరు చేయించినందుకు కరకగూడెం మండల పెరిక సంఘం మండల అధ్యక్షులు చిట్టి వెంకటేశ్వర్లుతో పాటు కమిటి రేగా కాంతారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రశాంతంగా మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష నిర్వహణ

*భూపాలపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మెరిట్ స్కాలర్‌షిప్ కోసం 374 మంది ధరఖాస్తు చేసుకోగా 367 మంది హాజరైనట్లు జిల్లా విద్యా శాఖ అధికారి ఎం రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి జుమ్మునాయక్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లిలో ఈ పరీక్షలు నిర్వహించామన్నారు. ఎంపికైన వారికి 9 నుండి 12వ తరగతి వరకు ప్రతి ఏటా రూ. 12 వేల చొప్పున స్కాలర్‌షిప్ అభిస్తుందని తెలిపారు.



## "వార్త"కథనానికి స్పందన

**అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకులు పంపిణీ**

*కరకగూడెం,ప్రభాతవార్త:* కరకగూడెం మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు కందిపప్పు,పాలతో పాటు సరుకులు అందజేశారు.'వార్త' పత్రికలో ఆదివారం "పౌష్టికాహారంలోపం" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టారు.ఆదివారం మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకులు అందజేశారు.


అందని పౌష్టికాహారం..!

## అమ్మానాన్న వృద్ధాశ్రమంలో పండ్లు, రొట్టెలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:*



మణుగూరు మండలంలోని అమ్మానాన్న వృద్ధాశ్రమంలో ఆదివారం ఆంగ్ల ఉపాధ్యాయులు షేక్ మీరాహుస్సేన్ ఆధ్వర్యంలో విద్యార్థులు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్రి దర్మారావు, చారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పగిడేరులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ పరిశీలన

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:* మణుగూరు మండలంలోని పగిడేరు పంచాయతీ శాంతినగర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఆదివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఆ గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ కమ్యూనిటీ హాల్‌కు అవసరమైన నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు అందజేయ నున్నట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పప్పుల ప్రసాద్, ఉప సర్పంచ్ దామళ్ల దయాకర్, బుచ్చి రాములు, వేర్పుల సురేష్, బేతమల్ల సుందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 19 మున్నూరు కాపు చైతన్య యాత్ర ప్రారంభం

**-పినపాక నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం కో-ఆర్డీనేటర్ వలసాల వెంకటరామారావు**




*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్18:* ఈ నెల 19న మున్నూరు కాపు చైతన్య యాత్ర రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండా దేవయ్య ఆధ్వర్యంలో వేములవాడలో ప్రారంభం కానున్నదని, ఈ యాత్రను మున్నూరుకాపులు విజయవంతం చేయాలని పినపాక నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం కో-ఆర్డినేటర్ వలసాల వెంకటరామారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మున్నూరుకాపు సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో మున్నూరుకాపులను చైతన్యం చేసి రాష్ట్ర జనాభలో 24 శాతం ఉన్న మున్నూరుకాపులకు ప్రత్యేకంగా మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసి రూ.5వేల కోట్లు నిధులు కేటాయించాలని అన్నారు. ఈ నిధుల ద్వారా మున్నూరు కాపుల్లో ఉన్న బలహీన వర్గాలకు చేయూత అందించాలని, జనాభకు తగ్గట్టుగా ఎన్నికల్లో రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని తద్వారా అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. ఈ యాత్ర 119 నియోజకవర్గాల్లో నిర్వహించిన తరువాత మహా గర్జన లక్షలాది మందితో హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మణుగూరు మండల కార్యదర్శి గాండ్ల సురేష్, పినపాక మండల అధ్యక్షులు బొడ్డు ఏసుబాబు, పీఏసీఎస్ ఛైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, ఐక్య కాపు వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు ఊటుకూరి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు ఎదవల్లి వెంకటయ్య, పొట్ల ముత్తయ్య, గాండ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుంది

<u>*గార్ల, డిసెంబర్18 ప్రభాతవార్త:*</u>

ఉపాద్యాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం బాధ్యతాయుతంగా కృషి చేస్తుందని ఉపాద్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వర్తకసంఘం భవన్‌లో నాగటి నారాయణ ప్రాంగణంలో మురళి అద్యక్షతన ఏర్పాటు చేసిన యుటిఎఫ్ జిల్లా4వ మహసభలో ఆఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వరంగాలను సక్రమంగా నడిపి సామాన్యప్రజలకు ప్రయోజనకరంగా ఉపయోగించాల్సింది పోయి కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు కార్పోరేట్‌శక్తులకు వేలకోట్ల రూపాయలను రాయితీ ఇస్తుందన్నారు. నిధులు విడుదల చేసి ప్రభుత్వ రంగ విద్యను పటిష్టపరచకుండా సమాన్యులకు అందని ఖరీదైన విద్యను చట్టబద్ధత కల్పించడ కోసమే నూతన విద్యావిధానం అమలుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. నాణ్యమైన విద్య అందించడానికి కావాల్సిన ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులను భర్తి చేయకుండా ఎలాఅందుతుందని ఆయన ప్రశ్నించారు. అటు ప్రభుత్వ రంగాలు సింగరేణి, రైల్వే రంగాలు ఒక్కొక్కటిని ప్రవేటు పరం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యూలర్ చేసి పిఆర్‌సిని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. సంఘాన్ని మరింత బలోపేతానికి కృషి చేస్తు సిపిఎస్ రద్దుకు విస్తృతంగా ప్రజల్లో




ప్రచారం చేయాలని, భవిష్యత్‌లో యుటిఎఫ్ ఆద్వర్యంలో నిర్వహించే ఆందళనలో కార్యకర్తలు విధిగా పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సామమల్లారెడ్డి, ఉపాద్యక్షురాలు సిహెచ్ దుర్గా భవాని, శ్రీనివాసరావు, కార్యదర్శి ఎస్.యాకూబ్, జిల్లా నాయకులు శ్రీనివాస్, జి.భద్రునాయక్, మండల అద్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్, నాయకులు శివరాం ప్రసాద్, భాస్కరరావు, రాజేశ్వరీ, సుశీల, టిటిఎఫ్, ఎటిఎఫ్ రాష్ట్రనాయకులు మాళోత్ శివనాయక్, మోకాళ్ళ రాంచంద్రు, తదితరులున్నారు.

# రెగ్యూలరైజ్ జీఓ విడుదల చేయించడానికి కృషిచేయాలి

<u>*గార్ల, డిసెంబర్18 ప్రభాతవార్త:*</u>

ప్రభుత్వ కళాశాలలో కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న కాంట్రాక్టు అద్యాపకుల రెగ్యూలరైజ్ జిఓను ప్రభుత్వం విడుదల చేయడానికి తమవంతు కృషి చేయాలని కాంట్రాక్టు అద్యాపకుల అసోసియేషన్-475 వినతిపత్రంలో కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యుటిఎఫ్ జిల్లా మహసభల్లో పాల్గొన్న ఉపాద్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి వేముల రవీందర్ ఆద్వర్యంలో అద్యాపకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలుసుకొని వినతిపత్రం అందించి మాట్లాడారు. యేండ్ల తరబడి ప్రభుత్వ కళాశాలలో అరకొర జీతాలతో పనిచేస్తు ఆర్థికంగా ఇబ్బందులు ఎర్కొంటు కుటుంబాలను పోషించుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కళాశాలలో కాంట్రాక్టు అద్యాపకులను రెగ్యూలరైజ్ చేస్తు జీఓను జారిచేస్తామని ప్రభుత్వం ప్రకటించి నెలలు గడుస్తున్నాయన్నారు. రెగ్యూలర్ అద్యాపకులుగా కాకుండానే యేండ్ల తరబడి పనిచేస్తు నిరాశతో విరమణ పొందుతున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. జీఓ జారిచేయకపోవడంతో యేండ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు అద్యాపకులకు




అన్యాయం జరుగుతందని, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అద్యాపకులను రెగ్యూలరైజ్ చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి వెంటనే జీఓను జారిచేయడానికి తమవంతు కృషి చేయాలని కోరారు. వినతి కార్యక్రమంలో కాంట్రాక్టు అద్యాపకులు గొడుగు సోమన్న, యు.శ్రీనివాసరావు, స్రవంతి, తదితరులున్నారు.

# పర్యాటక స్థలంగా మార్చే నిర్ణయాన్ని విరమించుకోవాలి

<u>*గార్ల, డిసెంబర్18 ప్రభాతవార్త:*</u>

ఝార్ఖండ్ రాష్ట్రంలోని శాశ్వత తీర్థస్థలం సమ్మెద్ శిఖర్జీ పవిత్రస్థలాన్ని పర్యాటక స్థలంగా మార్పుకు కేంద్ర వన సంచాలక విభాగం తీసుకోనున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మండల కేంద్రంలోని జైనమతస్తులు డిమాండ్ చేశారు. పర్యాటక స్థలంగా మార్చాలని ప్రతిపాదనను నిరసిస్తు ఆదివారం మండల కేంద్రంలో జైనమతస్తులు ప్రధాన పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు జైనమతానికి చెందిన 20తీర్థంకరులు, అనంతానంత మునులు ఝార్ఖండ్ రాష్ట్రంలోని శాశ్వత తీర్థమైన సమ్మెద్‌శిఖర్జీ నుండి మోక్షం పొందారన్నారు. ఇటివంటి పుణ్యపవిత్ర క్షేత్రాన్ని అలానే కొనసాగించాలని పర్యాటక స్థలంగా మార్చాలని



పూనుకోవడం సరికాదన్నారు. తక్షణం తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకొని ప్రతిపాదనలు వెనక్కితీసుకోవాలని కేంద్ర వనసంచాలక విభాన్ని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జైనమతస్తులు మహవీర్‌జైన్, రావూక విమల్‌కుమార్‌జైన్, విపుల్‌జైన్, పదంజైన్, నితిన్‌జైన్, ఉషజైన్, శోభజైన్, తదితరులున్నారు.

# రైతు వేదికల నిర్వహణకు నిధులొచ్చాయ్...

***-ఒక్కో రైతు వేదిక నిర్వహణకు నెలకు రూ. 9 వేలు -ఐదు నెలల నిర్వహణ ఖర్చులు మంజూరు చేసిన ప్రభుత్వం***

<u>*చిట్యాల రూరల్, ప్రభాతవార్త*</u>

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణాధికారిని నియమించి వారి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రైతు వేదికలను నిర్మించింది. క్షేత్ర స్థాయి సమస్యలను ప్రభుత ్వం దృష్టికి తీసుకెళ్లేందుకు గ్రామ, మండల, జిల్లా స్థాయి రైతుబంధు సంఘాలను ఏర్పాటు చేసి రైతులను భాగస్వామ్యం చేసింది. రైతు బంధు మండల భాద్యుడికి ప్రత్యేక గదిని, సామాన్లు సమకూర్చింది. ఆయా కార్యాలయాల్లో విస్తరణాధికారులు ప్రతి రోజూ ఉదయం,




సాయంత్రం పూట గంటసేపు రైతు వేదికల్లో రైతులకు అందుబాటులో ఉండాలని, అనంతరం క్షేత్ర స్థాయిలో పంటల సందర్శనకు వెళ్లాలనే ఆదేశాలున్నాయి. రైతు వేదికలను సక్రమంగా సద్వినియోగం చేసుకునేం దుకు వాటి నిర్వహణకు నెలకు రూ. 9 వేలు చొప్పున ప్రభుత్వం జిల్లా వ్యవసాయశాఖ కార్యాల యానికి నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయానికి జమ చేసింది. ఇప్పటికే రైతు వేదికల పేరిట బ్యాం కులో పొదు పు ఖాతాలను తెరచి వాటిని ఉన్నతా ధికారులకు పంపించారు. ఇక నుండి వేదికల నిర్వహణ మరింత సమర్ధవంతంగా నిర్వహి స్తారు.

**నిధుల ఖర్చు ఇలా చేయాలి...**

ఈ నిధులను రైతువేదికలకు ఇంటర్నెట్ బిల్లులు, ఊడ్చేవారికి జీతాలు, కరెంట్ బిల్లుల చెల్లింపు వంటి అవసరాలకు వెచ్చించాలి. శాస్త్రవేత్తలతో ముఖా-ముఖి, రైతుల సందర్శన యాత్రలకు సంబంధించిన ఫోటోలు ముద్రణ తదితరాలకు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

## పోలీసుల అదుపులో మట్టి ట్రాక్టర్లు

<u>*రఘునాథపల్లి, డిసెంబరు18 ప్రభాతవార్త :*</u>

రఘునాథపల్లి మండలకేంద్రంలోని బాణాజీపేట శివారులోగల విజయ్‌సింగ్ వ్యవసాయ క్షేత్రం నుంచి రఘునాథపల్లికి జేసీబీ సహాయంతో ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలిస్తుండగా స్థానికులు గమనించి డయల్ 100కు సమాచారం ఇచ్చారని, వెంటనే పోలీసులు అక్కడికి వెళ్లగా రెండు ట్రాక్టర్లు దొరికాయని, జేసీబీతోపాటు మిగతా ట్రాక్టర్లు పరారయ్యాయని, విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ప్రథమ వర్ధంతిలో ఘననివాళి



<u>*నెల్లికుదురు, డిసెంబర్ 18, ప్రభాతవార్త*</u>

మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు పులి వెంకన్న తల్లి పులి అచ్చమ్మకు ఆదివారం ప్రథమ వర్ధంతిని ఆయన స్వగృహంలో నిర్వహించగా, కాంగ్రేస్‌పార్టీ మాజీ జడ్పీటీసి ఎచ్ వెంకటేశ్వర్లతోపాటు జిల్లా, మండల నాయకులు పాల్గొని ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో సలుగు పూర్ణచందర్, చిలుకూరి వెంకటేశ్వర్లు, కుమ్మరికుంట్ల మౌనేందర్, ఆకుల కోంరెల్లీ, మల్లేష్, మద్ది సత్తయ్య, ఆకుల సోమయ్య, కిషన్‌నాయక్, రవినాయక్, లోకేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రంజిత్‌రెడ్డి



<u>*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు18 ప్రభాతవార్త :*</u>

స్టేషన్‌ఘన్‌ఫూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండల బీఆర్ఎస్ కోఆర్డినేటర్‌గా పోలేపెల్లి రంజిత్‌రెడ్డి రెండోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం రంజిత్‌రెడ్డి ఎమ్మెల్యే రాజయ్యను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య రంజిత్‌రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన స్థానిక ఎమ్మెల్యేకు సహకరించిన ప్రతీ ఒక్కరికి రంజిత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి



<u>*చిట్యాల రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*</u>

ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో 1-10-2019 నుండి 31-3-2022 వరకు చేపట్టిన పనులను 13వ విడత సామాజిక తనిఖీల్లో భాగంగా స్టేట్ రిసోర్స్ పర్సన్ జె. రమేష్ ఆధ్వర్యంలో బిఆర్పీ కె. ముత్యయ్య సమక్షంలో తనిఖీ బృందం ఈ నెల 13 నుండి నాలుగు రోజుల పాటు గ్రామంలో జరిగిన పననులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ గ్రామసభలో వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు 90 రకాల ఉపాధి హామీ పనులు చేపట్టారని, వీటికి మొత్తం రూ.ప 75,14,098 ఖర్చు చేశారని, ఇందులో కూలీలు ఖర్చులు గాను రూ. 59,61,452, సామాగ్రికి రూ. 15,52,646 ఖర్చు చేసినట్లు వివరించారు. గ్రామంలోని రైతులు, కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరగడం వల్ల కూలీలు వలసలు పోకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఉయ్యాల లింగయ్యగౌడ్, సిద్ది వీరసోమయ్య, మర్రి రమేష్, కెవి రమణ, అనూష, లక్ష్మీప్రసన్న, పాల్గొన్నారు.




# భూముల సమస్య పరిష్కారానికి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది

**- జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య**

*కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*

అటవీ, రెవెన్యూ భూముల సమస్య పరిష్కారానికి ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య అన్నారు. ఆదివారం జెడ్పీ కార్యాలయంలో అటవీ, స్త్రీ, శిశు, వికలాంగుల సంక్షేమశాఖ, సమీకృత, గిరిజన, ఇంజనీరింగ్, రోడ్ల భవనాలు అధికారులతో వివిధ అంశాలపై 16వ జెడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అర్హులకు పోడు పట్టాలు జారీపై అటవీశాఖ అధికారులు చెప్పిన అంశాలపై జెడ్పీటీసీ సభ్యులు సూచనలు పరిగణలోకి తీసుకొని ప్రత్యేక సమావేశం నిర్వహించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 19 మంది జెడ్పీటీసీ సభ్యులకు రూములు కేటాయించగా లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ జెడ్పీటీసీ సభ్యులకు ఎందుకు గది కేటాయించలేదని, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రత్యేకంగా గదులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఈవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో విద్యాలత, జెడ్పీ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్, జెడ్పీ డిప్యూటీ సీఈవో నాగలక్ష్మీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# గిరిజన ఆశ్రమ వసతి గృహాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు

*జూలూరుపాడు, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



మండలంలోని పడమటి నర్సాపురం గిరిజన ఆశ్రమ వసతి గృహంలో 44 మంది విద్యార్థినులు ఫుడ్‌పాయిజన్ వల్ల అనారోగ్యానికి గురయ్యారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కలెక్టర్‌కు నివేదిక ఇస్తామని, ఇక్కడ ఉన్న పరిస్థితులను మా రాష్ట్ర పార్టీకి కూడా తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, మాదినేని సతీష్, భూక్యా శ్రీను, కంచి సోమయ్య, మనోహర్, రవి, జేష్ట నరేష్, వందనపు సుబ్బు పాల్గొన్నారు.

# కోనేరు ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



మండలంలోని ఎదురుగడ్డ పంచాయతీలో ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు బీజేపీలో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని, రోజురోజుకు ప్రజల్లో బీజేపీపై ఆదరాభిమానాలు పెరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో బీజేపీకి తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్, మాచర్ల ప్రవీణ్, బానోత్ నరేష్, వీరన్న, బాలాజీ, రవి, దేవీ, సురేష్, అనూష, జంకు, సావిత్రిలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన జీఎస్సార్ అనుచరుడు

*భూపాలపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

భారతీయ రాష్ట్ర సమితి పార్టీలో గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అనుచరుడు గండు రమేష్ ఆదివారం భూపాలపల్లి క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో చేరాడు. క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బస్వరాజుపల్లి మాజీ సర్పంచ్ గండు రమేష్ బిఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి ఎంఎల్ఎ ఆహ్వానించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలంను మూడు ముక్కలుగా చేయడం వెనుక అంతర్యం ఏంటి.?

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

*కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



భద్రాచలం డివిజన్‌లోని ఐదు పంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేసి అన్యాయం చేసిన పాలకులు మరోసారి భద్రాచలం కేంద్రాన్ని మూడు పంచాయతీలుగా మారుస్తూ అన్యాయానికి పూనుకోవడం సరికాదని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... భద్రాచలం ప్రజలు మేజర్ ఉమ్మడి గ్రామ పంచాయతీ గానే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారని, ప్రజల ఆకాంక్షలు విరుద్ధంగా భద్రాచలం కేంద్రాన్ని మూడు ముక్కలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 45ని తక్షణమే ఉపసంహరించుకొని భద్రాచలంను యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. విభజనను నిరసిస్తూ సోమవారం జరిగే భద్రాచలం బంద్ సీపీఐ పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు.

# శ్రీ ముత్యాలమ్మ జాతర ఉత్సవ కమిటీలు ఎన్నిక

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసి ఉన్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవములు 06.02.2023 నుండి 14.02.2023 వరకు తొమ్మిది రోజులపాటు నిర్వహించేందుకు దేవస్థానం కమిటీ నిర్ణయించింది. రెండు సంవత్సరాలకి ఒకసారి వచ్చే జాతరను విజయవంతం చేయుటకు జాతర ఉత్సవ కమిటీలను దేవస్థానం ఛైర్మన్ చుక్క గణేష్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేసి ఎంపిక చేశారు. వివిధ కమిటీలకు ఆర్గనైజర్లను నియమించారు. ఆహ్వాన కమిటీకి కె.సింగరయ్య రెడ్డి, కె.వేణుగోపాల్, అల్లాడి వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీకి దల్లి అప్పాలరెడ్డి, ఎస్‌కె.ఉస్మాన్ అహ్మద్ ప్రచార కమిటీకి బైరెడ్డి సతీష్, పీ.వినోద్, ఫుడ్ కమిటీకి కె.నరసింహారావు, లంక ప్రసాద్, దల్లి సతీష్‌రెడ్డి, డోనేషన్ కమిటీ దల్లి వేణుబాబు, సిహెచ్.సాయిబాబు, కల్చరల్ కమిటీ కర్రి శివకుమార్‌లాల్, కే.త్రినాధ్‌రెడ్డి, బి.నరసింహారావు, త్రినాధులు, కె.మల్లురు. డప్పు వాయిద్యాల కమిటీ కర్రి రవిందర్‌కుమార్, మంగరాజు, రజేష్, యూత్ కమిటీ బోర పవన్‌కుమార్‌రెడ్డి, నాగరాజు, భరత్, శాంతి కమిటీ గొర్స అశోక్, లంక శివ, ఫైర్ కమిటీ పిలక నరేంద్రరెడ్డి, కెల్ల ఫనీకుమార్, కుప్పిలి బాణుచందర్, మహిళా కమిటీ శాంతదేవి, రుక్మీణి, కమలదేవి, గజలక్ష్మి, పూజర్ల కమిటీ సారిపల్లి రాంబాబు, బోర సన్యాసిరెడ్డి, మామిడి గణేష్, కరుకు వీర్రాజులను వివిధ కమిటీలకు కన్వీనర్‌లుగా గ్రామసభలో ఎంపిక చేశారు. ఫిబ్రవరి 2023లో జరిగే శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను విజయవంతం చేయాలని ఆలయకమిటీ అధ్యక్షులు చుక్క గణేష్‌రెడ్డి, భక్తులకు విజ్ఞప్తి చేశారు.



# ఆర్‌సీఎం చర్చిలో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

**- పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ**

**- నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై విజయలక్ష్మీ**

*చంద్రుగొండ, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండలం అయనపాలెం ఆర్‌సీఎం చర్చిలో ఆదివారం ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు రెవరెండ్ ఫాదర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై విజయలక్ష్మీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్సై నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్‌ను కట్ చేశారు. పేద క్రైస్తవులకు ఎస్సై విజయలక్ష్మీ చేతుల మీదుగా నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై విజయలక్ష్మీ మాట్లాడుతూ... తనను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించిన రమేష్ ఫాదర్‌కు, ఆర్‌సీఎం చర్చి సంఘ పెద్దలకు క్రైస్తవ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవులు అతి పెద్ద పండుగగా జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు తమ చర్చిలను అత్యంత సుందరంగా అలంకరించుకొని ఈ పండుగను జరుపుకుంటారని, అందులోనే ముందుగా జరుపుకునే సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం అంటే ఆ దేవుడే కల్పించిన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. చర్చిఫాదర్ మాట్లాడుతూ... గత ఆరు సంవత్సరాల నుంచి ఇదే ఆర్‌సీఎం చర్చిలో పేద క్రైస్తవులకు తన సొంత కష్టంతో కూడిన డబ్బులను వెచ్చించి మొదట 30 మందితో మొదలైన ఈ కార్యక్రమంలో ఇప్పుడు 150 మందికి నరూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తమకు ఆస్తులు అంటే ఏమీ ఉండవు... మా ఆస్తులు మా సంఘమేనని అన్నారు. వారి ఆనందమే తన ఆనందమన్నారు. ఈ సందర్భంగా ఎస్సైని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సీహెచ్ లక్ష్మణ్‌రావు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# చర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నరేందర్

**ఖిల్లా వరంగల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** డివిజన్ ఖిల్లా వరంగల్ పడమర కోటలో నూతన కల్వరి బాప్టిస్టు చర్చి నిర్మాణం కోసం మూలరాయి స్థాపన (శంఖుస్థాపన) కార్యక్ర`మాన్ని తూర్పు ఎమ్మెల్యే నన్నపు నేని నరేందర్ ముఖ్య అతిధిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏసయ్య కృపతో అందరూ బాగుండాలి అని ఆయన బోధనలు ఆచరణీయమని, కల్వరి బాప్టిస్ట్ చర్చి నిర్మాణం కోసం తాను సహక`రిస్తానన్నారు. దళిత గిరిజన బహు జనుల పక్షాన నిలబడుతున్న సెక్యు లర్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. క్రైస్తవుల కోసం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, పాస్టర్ గంధం జేమ్స్ సుందర్, నాయకులు కోటి, నర్సింగ, రవి, మేకల ఎల్లయ్య, నలిగంటి అభిషేక్, అభిలాష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## 21న హరిహర పుత్ర అయ్యప్పస్వామి సేవాసమితి మహా పడిపూజ



**ఖిల్లా వరంగల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** హరిహర పుత్ర అయ్యప్పస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పడిపూజ మహా అన్న దానం పోస్టర్‌ను తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమా రస్వామితో కలిసి ఆవిష్కరించారు. ఆదివారం శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సేవా సమితి నిర్వాహకులు బత్తిని సతీష్ కుమార్ గౌడ్, బత్తుల సత్యం ఆధ్వర్యంలో పడిపూజ కార్య క్రమం ఈ నెల 21 బుధవారం శివనగర్ రామా లయంలో పడిపూజతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నందున తూర్పు ఎమ్మెల్యే నరేందర్ నిర్వాహకులను అభినందిం చారు. ఈ సందర్భంగా గురుస్వామి సతీష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పడిపూజ కార్యక్రమానికి నగరంలోని స్వాములు, భక్తులు అందరూ హాజరై అయ్యప్ప స్వామి కటాక్ష వీక్షణాలకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రవీణ్ గురు స్వామి, మల్యాల రాజేశ్వర్, సురేష్ కుమార్, ఇట్టబోయిన రమేష్, మంగని కృష్ణ, సాంబయ్య, ఇతర గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా బీఎస్ఆర్‌కేఎస్ నిలబడుతుంది



**ప్రభాతవార్త- వరంగల్**

భవన నిర్మాణ రంగాల కార్మికులకు ఎల్లవేళలా బీఎస్ఆర్ కేఎస్ అండగా ఉంటుందని వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లం రమేష్ పటేల్ అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన బీఎన్ఆర్ కేఎస్ మండల కార్యదర్శి కందికొండ ప్రభాకర్ యొక్క సోదరుడు కందికొండ అశోక్ అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగింది. ఇతర కార్మిక నాయకుల ద్వారా మరణించిన అశోక్‌కు సంబంధించిన పలు విషయాలు తెలుసుకొని వారి స్వగ్రహానికి బీఆర్ఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుల్ల మల్లం రమేష్‌పటేల్ సమక్షంలో పలువురు కార్మిక నాయకులు చేరుకొని ప్రార్థివ దేహానికి పూలమాల వేసి ప్రగాడ సంతాపం తెలియజేసి వారి కుటుంబాన్ని ఓదర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ కార్మికులకే కాదు వారి కుటుంబాలకు కూడా సంఘం అండగా ఉంటూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబాడి నరసింహస్వామి, జిల్లా కోశాధికారి ఎండిజావిద్, మేకల రాజు, మూగల రవీందర్, కొల్లూరి రాజమౌళి, కొల్లూరి వీరస్వామి, ఎంబాడి రాజు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు నగర కమీషనర్ ప్రావీణ్య

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

19 సోమవారం జీడబ్ల్యూఎంసీలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జీడబ్ల్యూఎంసీ కమీషనర్ పి.ప్రావీణ్య ఓ ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యూఎంసీ కార్యాలయానికి రాకూడదని కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపిపి

**నెక్కొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ యువ నాయకులు దేవనబోయిన వినోద్‌యాదవ్ వివాహ వేడుకలకు మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ ఆశీర్వదించారు. వీరితో పాటు బిజెపి మండల నాయకులు సూలం సారయ్య, వార్డు సభ్యులు బండారి రమేష్‌యాదవ్, మూసిన మాదవ్, కాసు మల్లికార్జున్‌రెడ్డి, దేవనబోయిన విజేందర్‌యాదవ్, గోపగాని శ్రీకాంత్‌గౌడ్, మహమ్మద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

## సాయి తనుశ్రీకి అభినందనలు తెలిపిన కార్పొరేటర్



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీ ఏబీసీసీఐ అండర్ 15 మహిళల వన్డే డొమెస్టిక్ ట్రోఫి 2022-2023 రాష్ట్ర జట్టుకు ఎంపికైన సందర్భంగా నాయిని సాయి తనుశ్రీకి 33వ డివిజన్ కార్పోరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత విద్యలోనే కాకుండా క్రీడారంగంలోనూ అత్యున్నత స్థాయికి ఎదగాలని, నేటియువతకు క్రీడలు శారీరక మానసిక శక్తికి తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా తీసి ఉన్న కాల్వ పూడ్చివేత

**-వార్త ప్రభావం**

**చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**






మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో ప్రమాద కరంగా ఉన్న కాల్వను గ్రామ పంచాయతీ ఎట్టకేలకు పూడ్చి వేశారు. గ్రామం చింతనే మూల మలుపు వద్ద కొన్ని రోజుల క్రితం కాల్వను తవ్వి వదిలేశారు. ఎవరు తీశారో.. ఎందుకు తీశారో.. తెలియని పరిస్థితి నెలకొంది. ఈ కాల్వ మూల మలుపు వద్ద ప్రమాధకరంగా ఉండటంతో కాల్వను తవ్వారు... పనులు ఆపారు. అంటూ వార్త దినపత్రికలో ఇటీవలే కథనం వెలువడింది. దీనిపై గ్రామ పంచాయతి స్పందించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకున్నారు. యంత్రం సహాయంతో ప్రమాధకరంగా ఉన్నటు వంటి కాల్వ మట్టిని మొత్తం పూడ్చివేశారు. అనుమతి లేకుండా తీయడమే కాకుండా తీసి అలానే వదిలేయడం పట్ల సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రయాణికుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాల్వను పూడ్చివేయడం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు.




## మేధర సంఘం నూతన కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండలంలోని మేధర సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కమిటీ గౌరవ అధ్యక్షులుగా కనికరపు లక్ష్మీనర్సు, అధ్యక్షులుగా వలిపిరెడ్డి తిరుపతిరావు, ఉప అధ్యక్షులుగా కొండ్రు ప్రసాదరావు, కార్యదర్శిగా వాసం శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా వలిపిరెడ్డి హరిబాబు, కోశాధికారిగా నందికట్టి కృష్ణార్జునరావులను ఎన్నుకున్నారు.

## పంచాయతీలో వర్కర్సరకు చీరలు పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం బూర్గంపహాడ్ పంచాయతీలో పనిచేసే వర్కర్స్‌కి క్రిస్మస్ సందర్భంగా చీరలను పినపాక నియోజకవర్గం బిబ్లాక్ కో ఆర్డినేటర్ బర్ల నాగమణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తానని బిబ్లాక్ కోఆర్డినేటర్ బర్ల నాగమణి తెలిపారు.

## రామయ్య సేవలో పాడేరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాడేరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదివారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు.



ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## భద్రాచలంను మూడు ముక్కలుగా చేయడం వెనుక అంతర్యం ఏంటి..?

### -సీపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం మండలంలోని ఐదు పంచాయతీలను ఆంధ్రలో విలీనం చేసి అన్యాయం చేసిన పాలకులు మరోసారి భద్రాచలం కేంద్రాన్ని మూడు పంచాయతీలుగా మారుస్తూ అన్యాయానికి పూనుకోవడం సరికాదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భద్రాచలం ప్రజలు మేజర్ ఉమ్మడి గ్రామపంచాయతీగానే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారని, ప్రజల ఆకాంక్షలు విరుద్ధంగా భద్రాచలం కేంద్రాన్ని మూడు ముక్కలు చేయటం సరికాదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్.45ని తక్షణమే ఉపసంహరించుకొని భద్రాచలంను యదాతదంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. విభజనను నిరసిస్తూ సోమవారం జరిగే భద్రాచలం బంద్ సిపిఐ పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు.

# గోదావరి వరద బాధితుల ఆధ్వర్యంలో ర్యాలీ

సారపాక ప్రభాతవార్త:




భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాకలో గోదావరి వరద బాధితుల ఆధ్వర్యంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గోదావరి నదిలో జలదీక్ష నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2022 జూలై 17న ముఖ్యమంత్రి బాధితులకు ఇచ్చిన శాశ్వత పరిష్కారం హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బూర్గంపహాడ్ మండలం సారపాక, కృష్ణ సాగర్ పరిసర ప్రాంతాలలోని ప్రభుత్వ భూమిని శాశ్వత ఇంటి స్థలాలకు కేటాయించాలని, పినపాక, భద్రాచలం నియోజకవర్గంలోని ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇండ్లన్ని కట్టించాలని దీక్షలో కోరారు. రెవెన్యూ, ఫారెస్ట్ భూముల మధ్య సరిహద్దులను నిర్ణయించాలన్నారు. సొంత స్థలం ఉన్న వారికి రూ.3లక్షలు ఆర్థిక సహకారం హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ మద్దతు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ హుక్యా, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, నాయకులు డి.పున్నంచంద్, జక్కం కొండలరావు, నిరుపేదల గృహకల్ప సాధన కమిటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొండపనేని కృష్ణయ్య, గోదావరి ముంపు వరద బాధితుల పోరాట కమిటీ నాయకులు ముత్యాల సత్యనారాయణ, భూలక్ష్మి, ఎట్టి లక్ష్మణ్, సుజాత, భద్రమ్మ, అనంతలక్ష్మి, ధనసూరి అనసూయమ్మ, తాళ్లూరి తయారమ్మ పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి



సారపాక ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం తెలుగుదేశ పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు అధ్యక్షతన పినపాక నియోజకవర్గం స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 21న ఖమ్మంలో జరిపిగే నారా చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభ విజయవంతం చేయడం గురించి చర్చించారు. ఈ యొక్క సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోనే అన్ని మండలాల నుండి అన్ని గ్రామాల కార్యకర్తలను అభిమానులను, తెలుగుదేశం పార్టీ శ్రేణులను భారీగా సమీకరించి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పినపాక నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్ష కార్యదర్శుల అందరికీ సూచించారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గం బాధ్యులు వట్టం నారాయణ దొర పార్లమెంటరీ కార్యదర్శి వాసిరెడ్డి చలపతిరావు, పార్లమెంటరీ కార్యదర్శి కంచేటి వెంకటేశ్వరరావు, మణుగూరు మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, బూర్గంపహాడ్ మండల మహిళా అధ్యక్షురాలు ఆకుల పద్మ, మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు ఖమరున్నీసా బేగం, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌రావు, జిల్లా నాయకులు యార్లగడ్డ రాజా, ఐటిసిటిఎన్‌టియుసి అధికార యూనియన్ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, ఐటిసి అధికార యూనియన్ టిఎన్టియూసీ చైర్మన్ గల్లా నాగభూషయ్య, పినపాక మండల పార్టీ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, బూర్గంపహాడ్ మండల అధికార ప్రతినిధి కాకర్ల సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు అంతోటి గురువయ్య, బీసీ సెల్ నాయకులు మామిడాల కృష్ణమూర్తి, తెలుగు యువత నాయకులు గొల్లకొండ సాగర్‌నాయుడు, కృష్ణార్జున, యువత నాయకులు రామకృష్ణ, యువ నాయకుల వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

# నేటి బందును జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:




భద్రాచలం గ్రామపంచాయతీని మూడు గ్రామ పంచాయతీలుగా విభజించే 45వ జీవోను రద్దు చేయాలని భద్రాచలం గ్రామపంచాయతీ యధావిధిగా కొనసాగించాలని సోమవారం జరిగే భద్రాచలం బందును ప్రజలందరూ జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పట్టణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కౌన్సిల్ సభ్యులు కాపుల గోపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ.. భద్రాద్రిపై వివక్ష కక్ష చూపుతున్న ప్రభుత్వంపై పోరాటమే మార్గమని భద్రాద్రి ప్రజలంతా ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోకపోతే భవిష్యత్తులో భద్రాద్రి శూన్యంగా మిగులుతుందని మూడు పంచాయతీల జీవో అనేది హాస్యాస్పదంగా ఉందని దానిని సమర్థించుకుంటూ అధికార పార్టీ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వనాథ్, మీసాల భాస్కరరావు, దారపునేని రమేష్, ముప్వ రామలక్ష్మి, దొడ్డిపట్ల శివప్రసాద్, సత్యానంద్, యువజన సంఘం బాధ్యులు ప్రదీప్, శివ, హరీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మారెడ్డి గణేష్, బద్ది బాబి, రాజు, దేవర, నాగరాజు, కల్లూరి శ్రీరాములు, జక్కం గోపి, బైరు వరలక్ష్మి, రమణమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 2022 నెహ్రూ క్రికెట్ కప్ విజేతగా నిలిచిన భద్రాచలం బ్లాస్టర్స్

భద్రాచలం ప్రభాతవార్త:



27వ నెహ్రూ క్రికెట్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో భద్రాచలం బ్లాస్టర్స్ జట్టు భద్రాచలం బీసీసి జట్టుపై గెలుపొందింది. భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతీదేవి జ్ఞాపకార్థం, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న నెహ్రూ కప్ పోటీలు ముగిసాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బాటింగ్ చేసిన భద్రాచలం బ్లాస్టర్స్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 155 పరుగులు సాధించారు. 156 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేసిన భద్రాచలం బీసీసి జట్టు 128 పరుగుల చేసి ఆల్ ఔట్ అయ్యారు. భద్రాచలం బ్లాస్టర్స్ జట్టులోని కిరణ్ 3 సిక్సులు, 4 ఫోర్లు సహాయంతో బంతుల్లో 60 పరుగులతో అద్భుతంగా బ్యాటింగ్ ప్రదర్శన చేసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. ఈ కార్యక్రమంలో కప్ ఫౌండర్స్ తోటమళ్ళ బాలయోగి, వాతాడి దుర్గా అశోక్, అధ్యక్ష కార్యదర్శులు అట్లూరి శ్రీధర్, దాట్ల రాజు, కన్వీనర్ సలీం, గుమ్ములూరి శ్రీనివాసరావు, మడిపల్లి నాగార్జున, ఉడతా రమేష్, కుంచాల సదానందం, పొట్లాబత్తుల బాల మురళీ, గుమ్మడపు దుర్గాప్రసాద్, అట్లూరి ఆనంద్, రావులపల్లి శ్రీనివాసరావు, వేముల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ కార్యకర్త కష్టపడి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- వైరా ఎమ్మెల్యే రాములు నాయక్**

*జూలూరుపాడు, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతీ కార్యకర్త కష్టపడాలని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... ప్రతీ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా నేనున్నాను అని ప్రతీ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చౌడం నరసిహారావు, ఎంపీపీ లావుడ్యా సోని, నున్నా రంగారావు, రైతు సమన్వయ సమితి మండల అద్యక్షుడు యదళ్లపల్లి వీరభద్రం, యల్లంకి సత్యానారాయణ, లకావత్ గిరిబాబు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల నాయకులు మోదుగు రామకృష్ణ, లింగరాజ్, ఎస్‌కే సుభాని, పణితి వెంకటేశ్వర్లు, ధర్మ, ఎస్‌కే మైబు, రామిశెట్టి నాగేశ్వరరావు, రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి

**- ఎర్రజెండా అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారు**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

*కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ పేద కుటుంబానికి అందేలా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, పార్టీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని, అవసరమైతే పాలకులపై మిలిటెంట్ పోరాటాలు నిర్వహించి పేదలకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలోని 29వ వార్డు సన్యాసిబస్తీలో శనివారం రాత్రి జరిగిన సీపీఐ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బూర్జువా పార్టీల పాలనలో అడుగడుగునా అన్యాయానికి గురవుతున్న ప్రజలు ఎర్రజెండా అవసరాన్ని గుర్తిస్తూ ఆదరిస్తున్నారని, వారి నమ్మకానికి అనుగుణంగా పాలకులను ప్రజల పక్షాన నిలదీస్తామన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంపై వలస నాయకులకు మక్కువ పెరుగుతోందని, వీరిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 50 కుటుంబాలు కూనంనేని సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానికులు పూలమాల, శాలువలతో కూనంనేనిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కందుల భాస్కర్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, నేరెళ్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎంపీ నామా విస్తృత పర్యటన

*కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



జిల్లాలో బీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో పర్యటించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. చుంచుపల్లి విద్యానగర్ కాలనీలో పరుచూరి కృష్ణమోహన్ ఇంట్లో నూతన జంటను ఆశీర్వదించారు. అనంతరం చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి కుమారుడు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రైటర్‌బస్తీలో న్యాయవాది జీవీకే ప్రసాద్ ఇంటికెల్లి నూతన జంటను ఆశీర్వదించారు. తర్వాత ఆళ్లమురళి ఇంట్లో నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రైతుబందు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, కిలారు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, చిత్తారు సింహాద్రి యాదవ్, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, కొడా ప్రసాద్, పరమేష్ యాదవ్, జయంతి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.



## చెరువును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*చుంచుపల్లి, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



మండల పరిధిలో ఏజెన్సీ నిబంధనలకు, పంచాయతీ చట్టాలకు వ్యతిరేకంగా వెంచర్ వేయడమే కాకుండా చెరువును సైతం కబ్జా చేసి అక్రమ వెంచర్ వేసిన వ్యక్తులపై, వారికి సహకరిస్తున్న పంచాయతీ, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండన చేశారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి రామాంజనేయ కాలనీ పంచాయతీ సర్వే నంబర్ 137/1లో అక్రమంగా వెంచర్ వేసి చెరువును కబ్జా చేసిన ప్రాంతాన్ని సందర్శించారు. చుంచుపల్లి మండలం పూర్తిగా 1/70 యాక్టు పరిధిలో ఉంటుందని, ఇక్కడ వెంచర్లు వేసి ప్లాట్లు చేసి అమ్మడం పూర్తిగా వ్యతిఏకమని కొంతమంది అధికారుల ప్రోద్బలంతో రామాంజనేయ కాలనీ పంచాయతీ కార్యాలయం ఎదుటనే వెంచర్ వేసిన ఉన్నతాధికారుల ఒత్తిడి మూలంగా కిందిస్థాయి సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియెడల బీఎస్పీ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, మాలోత్ వీరు నాయక్, పట్టణ అధ్యక్షుడు బాపనపల్లి కల్యాణ్, చెనిగరపు నిరంజన్‌కుమార్, నాగేందర్‌లు పాల్గొన్నారు.




## ఘనంగా కోటమైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

*జూలూరుపాడు, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ఉన్న కోటమైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, ఎల్లంకి సత్యనారాయణ, యడ్లపల్లి వీరభద్రం, పెండ్యాల రాజశేఖర్, నరసింహారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణిలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి రాత పరీక్ష

*కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గ్రేడ్ ఈ1 పోస్టులను ఇంటర్నల్ అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. 9 పోస్టులకు గాను 72 మందికి హాల్ టిక్కెట్లు జారీ చేయగా 64 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సీసీ కెమేరాల నిఘా మధ్య నిర్వహించారు. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జీఎం పర్సనల్ బసవయ్య, జీఎం సెక్యూరిటీ హనుమంతరావు, ఎస్‌వోటు డైరెక్టర్ ఫైనాన్స్ సుధీర్‌లు పర్యవేక్షించారు. ఈ పరిశీలనలో డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, డీజీఎం విజిలెన్స్ వీఎన్‌వీఎస్ ఆర్.శాస్త్రీ, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శారద, వేణుగోపాల్, డిప్యూటీ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ఎడవల్లి

*కొత్తగూడెం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*

ఏఐసీసీ ఆదేశాల మేరకు పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిల సమావేశం తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ గాంధీభవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి పీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు.



# నూతన దంపతులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

**చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు లచ్చినాయక్‌తండాలో నూతన దంపతులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. తండాకు చెందిన ఆంగోతు రాజేందర్ రాజేశ్వరిల వివాహ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మరో వేడుకల్లో ముగ్ధుంపురం గ్రామానికి చెందిన స్నేహ- విషాల్ వివాహ వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మండల కమిటీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి వెంకట రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి యాకయ్యగౌడ్, ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, కిసాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సంపత్‌రెడ్డి, అమీ రోద్దిన్, సర్పంచ్‌లు తూటి పావని రమేష్, సిద్దెన రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచేరు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## టార్కెట్ బాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి సీనియర్ టార్కెట్ బాల్ క్రీడా సెలక్షన్‌కు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను టాస్ వేసి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండల పార్టీ అధ్యక్షులు స్థానిక కౌన్సిలర్, అసోసియేషన్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌నగర్‌లో సమస్యలను పట్టించుకోవాలని మున్సిపల్ చైర్మన్‌కు వినతి



**నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
అంబేద్కర్ నగర్‌లో పేరుకుపోయిన సమస్యలను పట్టించుకోవాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్‌కు గుడిసెవాసులు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దళిత రత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ మాట్లాడుతూ మహాజన సోషలిస్టు పార్టీ ఇంచార్జ్ దళిత రత్న అందె రవి డిఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు తడుగుల విజయ్, ఎంఎస్పీ పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ నర్సంపేటకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అనగారిన కులాలకు చెందిన సొంత ఇల్లు స్థలాలు లేని వారము సర్వే నెంబర్ 813 ప్రభుత్వ భూమిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని 11 నెలలుగా జీవనం కొనసాగిస్తున్నామన్నారు. రోజువారి కూలీ పనులు చేసుకొని కుటుంబ పోషణ చేసుకొని జీవిస్తున్నాం, ఎండకు వానకు చలికి తట్టుకుంటూ జీవనం పోషణ చేసుకుంటున్నామని గుడిసె వాసులమైన మా అంబేద్కర్ నగర్ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునిగె యాకోబ్, జలగం రమేష్, శ్రీనివాసచారి, దామెర సుధాకర్, గుంపుల మాలతీలత, మహాజన మహిళా సంఘం నగర అధికార ప్రతినిధి చిలుపాక యశోద, జిడ్డు సరోజన, దండు సరిత, ఆరోగ్య ము, రమాదేవి, లావణ్య, కళ్లెపెల్లి రజిత, కుమ్మరి రజిత, శోభ, స్వప్న, భాగ్యమ్మ, సౌందర్య, అలేఖ్య, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ ఎంపిపికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శ



**చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
చెన్నారావుపేట వైస్ ఎంపిపి బీఆం ఎస్ మండల కన్వీనర్ కందికృషా రెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. వైస్ ఎంపిపి తన ఇంటి వద్దే శనివారం సాయంత్రం ప్రమాధవశాత్తు క్రింద పడటంతో చేతికి స్వల్పంగా ప్యాక్చర్ అయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంటికి చేరుకొని వైస్ ఎంపిపిని పరామర్శించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పి కోఆప్షన్ సబ్యులు ఎండి.రఫీ, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గణిత ఫోరం జిల్లా కమిటీ ఎన్నిక

**దుగ్గొండి, డిసెంబదర్ 18, ప్రభాతవార్త**
తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.అజీజ్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో ఆదివారం గణిత ఫోరం సమావేశం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కనకయ్య, కోశాధికారి లోకేశ్వర్‌రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సాన ఉమామహేశ్వర్, దేవునూరి ఆనందం, రాష్ట్ర అసోసియేట్ అద్యక్షుడు దొమ్మాటి బిక్షపతిలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక రాష్ట్ర పధాన కార్యదర్శి శ్యామ్ సుందర చార్యులు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎ అజీజ్ మాట్లాడుతూ గణితంలో విద్యార్థులను ఆసక్తి పెంచే విధంగా నిరంతరం పాటుపడుతామన్నారు. విద్యార్థులకు గణతంలో మెలుకువలు పాటించి సులభతరంలో భోదించే విధంగా కృషి చేస్తామన్నారు. లెక్కలు అంటే భయం లేకుండా నిరంతరం సాధన చేయించే విధంగా శ్రమిస్తామన్నారు. గణితంలో విద్యార్థుల మేదస్సును పెంచే విధంగా చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన గణిత ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.





## జీవో ఒప్పందం అయ్యే వరకు సమ్మె కొనసాగింపు



**నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
పట్టణంలో సివిల్ సప్లై గోదాం ప్రాంగణంలో ఏఐటియూసి అనుబంధ సంస్థ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ కార్మికుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు గడ్డ నాగేశ్వరరావు సభ వేదిక ఏర్పాటు యందు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంజాల రమేష్, పంచ వృత్తుల సంఘం రాష్ట్ర అద్యక్షులు ఇల్లందుల సాంబయ్యలు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి వెనక్కి తీసుకుంటూ జీవో అమలు పరిచి సివిల్ సప్లై హమాలీ కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ జనవరి 22 సంవత్సరంకు పెరిగిన రేట్లు అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర హమాలీ యూనియన్ మొత్తం 4000 మంది అమాలి కార్మికుల సమ్మెలో పాల్గొన్నారు. తక్కువ సమయంలో జీవో అమలు చేస్తూ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్స్‌కి న్యాయం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కే. మల్లయ్య, కే.నరసింహ, కిషోర్, టి.కుమార్, జి.కుమారస్వామి, మహేందర్, ఐలయ్యతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పదేవాలయంలో మహాన్నదానం



**నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
శ్రీదర్మశాస్త్ర అయ్యప్పదేవాయలంలో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. 34వ రోజు మహా అన్నదానంలో అన్నదాతలుగా నల్లగొండ మొగిలి భాగ్య లక్ష్మి, వీరేశలింగం రాధిక, కార్ల రాము రాధిక, కడప కృష్ణ మైమ, గోశాల శ్రావణి, జన్మదిన సందర్భంగా చింతల కమలాకం రెడ్డి, వనజసాయి, సుమిత్ రెడ్డి, ఉమామహేశ్వర్, మంజుల పట్లూరి రాజయ్య, రాజమణి, జంగిలి రమేష్, పాశాల నరేష్, శ్రావణ్లుఉ పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ చేతుల మీదుగా బహూకరించిన నూతన వస్త్రాలను ధరించి స్వామివారికి శిరస్సుపై నైవేద్యం ధరించిస్తూ మాలాధార స్వామికి బిక్ష వడ్డించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, దొడ్డ వేణు గుప్తా, సైఫా, సురేష్, బీరం రవీందర్‌రెడ్డి, దోమకుంట్ల సదానందం, నందయ్య, స్వామి, పుల్లూరి కపిల్‌స్వామి, గౌడ్, పూల శ్రీధర్, కాట రఘు, భరత్‌రెడ్డి, ఆలయ అర్చకులు నిర్వాహార సాహు, ఆలయ సిబ్బంది గురుస్వాములు గుమస్తా, దేశ రాములు సాయి, గోపి, సుమన్, పాల్గొన్నారు.

## టిడిపి బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి :ఆర్ఎన్.ప్రసాద్



చింతపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఈ నెల 21న ఖమ్మంలో జరిగే తెలుగుదేశం పార్టీ బహిరంగ సభకు వేలాదిమంది కార్యకర్తలు తరలి రావాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఎన్.ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం చింతపల్లి మండలకేంద్రంలో జరిగిన టిడిపిముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే 2024లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాలలో బహిరంగ సభలు నిర్వహించేందుకు సిద్ధమయా ్యరని అందులో భాగంగానే ఈనెల 21 న ఖమ్మంలో డిగ్రీ కళాశాల ఆవరణలో ఏరా ్పటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల టిడిపి నాయకులు హాజరవుతున్నారని పేర్కొ న్నారు. ఈ మహా బహిరంగ సభకు టిడిపి పార్టీ జిల్లాల నాయకులు, హాజరై విజయవంతం చేయాలన్నారు.అదే విదంగా నల్లగొండ జిల్లా నుండి వేలాది కార్యకర్తలు, అభిమానులు ఈ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో నేరేడుగొమ్ము టిడిపి మండల అధ్యక్షుడు కోతి అమరేందర్‌రెడ్డి, చందంపేట మండల అధ్యక్షుడు బ్రహ్మచారి, చింతపల్లి మండల అధ్యక్షుడు వై.రవీందర్‌గౌడ , దేవరకొండ మండల అద్యక్షుడు జి.శ్రీను,పెరికేటి యాదగిరి, డి.శ్రీనివాస్, సిలువేరు జంగయ్య, వస్కుల రాజేష్, కొమ్ము యాదయ్య, రమేష్, కుకుడాల శ్రీను, కె.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### 26 నుండి సిపిఐ పార్టీ వ్యవస్థాపక వారోత్సవాలు

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఈ నెల 26 నుండి సిపిఐ పార్టీ 98వ వార్షికోత ్సవాలను గ్రామ గ్రామాన వీధి వీధినా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర ్గసభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ధనుంజయనాయుడు కో రారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మాట్లా డుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్మివేస్తుంటే ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తున్నామన్నారు. యువతపాలకులు అవలంబిస్తున్న విధానాల పట్ల ఎప్పటికపుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మతంపేరుతో దేశాన్ని చిన్నాభిన్నం చేసేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. సిపిఐ పార్టీ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎల్లబోయిన సింహాద్రి, శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉ పాధ్యక్షుడు రావుల సత్యం, ఎ.లక్ష్మి, చిలక రాజు శ్రీను, ఏఐటియుసి మండల అధ్యక్షుడు వెంకన్న, అయిల నాగేశ్వరరావు, అంబటి భిక్ష ం, కటికోల వెంకన ్న, అంజయ్య, సోమగాని వెంకటేశ్వర్లు, గొరుగంతం శ్రీను, రావుల ఉపేందర్, కాసోజు వెంకటాచారి, కేశవరెడ్డి,శ్రీరా ములు, వెంకటరెడ్డి, పి.వెంకన్న, ఎన్.నర్స మ్మ, రావిరాల

## డాక్టర్ ఛాయదేవికి ఘన నివాళి



టేకులపల్లి, ప్రభాతవార్త:

ఆదివాసి ప్రముఖ గైనకాలజీస్ట్ డాక్టర్ వీసం ఛాయదేవి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అదివారం వారి స్వగ్రామం టేకులపల్లి మండలంలోని మేళ్లమడుగు గ్రామంలో దశదిశ కర్మలకు హాజరై వారి చిత్రపటానికి పుష్పగుచ్ఛంతో ఘనంగా పలువురు నాయకులు, ప్రముఖులు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియాజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు భద్రాచలం శాసనసభ్యులు పోదెం వీరయ్య,ఇల్లందు కాంగ్రెస్ పార్టీ ఆదివాసి నాయకులు గుండెబోయిన నాగమణి, చీమల వెంకటేశ్వర్లు, ఆర్రెం పాపారావు, వాసం రామకృష్ణ దొర, మోకాళ్ల శ్రీనివాసరావు, రాంబ్రహ్మం, ఆనందరావు, ఆదివాసి రాష్ట్ర డాక్టర్ అసోసియేషన్ అద్యక్షులు, మహబుబాబాద్ జిల్లా డిఎంఎస్ హెచ్ఓ డాక్టర్ చింత రమేష్, రిటైర్‌జాయింట్ కలెక్టర్ కల్తి వీరమల్లు, తుడుం దెబ్బ వ్యవస్థాపకులు, రిటైర్ ఈ ఈ మెట్ల పాపయ్య,పాయం ఆనందరావు, టీఎస్ ఎటిఎఫ్ జిల్లా అద్యక్షులు తదితరులు పాల్గొని ఛాయదేవి చిత్రపటానికి నివాళులర్పించారు.

## రెండు బైకులు ఢీ వ్యక్తి మృతి



టేకులపల్లి,ప్రభాతవార్త:

ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఏఆర్ కానిస్టేబుల్ మంచినీళ్ల రమేష్(33) మృతి చెందాడు. స్థానికుల, టేకులపల్లి పోలీసుల కథనం ప్రకారం ఆశోక్ హత్య తర్వాత ముత్యాలంపాడు స్టేజిలో పోలీసులు బందోబస్తు నిర్వహించేందుకు బోడు ఏఆర్ కానిస్టేబుల్ మంచినిళ్ల రమేష్‌విదులు అప్పగించారు.అదివారం విధులు ముగించుకొని రమేష్ తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ కోసం టేకులపల్లి వైపు వెళ్తుండగా టేకులపల్లి నుంచి కొత్తగూడెం వైపు వస్తున్న స్కూటి రమేష్ వాహనాన్ని బలంగా ఢీకొనడంతో రమేష్‌కు గాయాలైయ్యాయి. సంఘటనను తెలుసుకున్న టేకులపల్లి పోలీసులు రమేష్‌ను కొత్తగూడెం తరలిస్తుండగా మృతిచెందాడు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతుని స్వస్థలం జూలురుపాడు మండలం శింగభూపాలెం.




## 21న ఇల్లెందులో ఆయుర్వేద వైద్య శిబిరం

ఇల్లెందు, ప్రభాతవార్త :




సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు, ఇల్లెందు పరిసర ప్రాంత ప్రజల కోసం ఈనెల 21న ఇల్లెందు జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు ఆదివారం తెలిపారు. ఆయుర్వేద ప్రత్యేక నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా షుగర్, పక్షవాతం, చర్మ, ఎయిడ్స్, సంతాన, క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాదులను పరీక్షించి లాభాపేక్ష లేకుండా మందులు తగు మూల్యంతో ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీఎం తెలిపారు.

## జీఎంను సన్మానించిన వైసీవోఏ క్లబ్ నూతన కమిటీ



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వైసీవోఏ క్లబ్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజును సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వైసీవోఏ క్లబ్‌ను అభివృద్ధి చేయడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. క్లబ్‌లో నిర్వహించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసు, ఏజీఎం ఈఅండ్ఎం జి.ప్రభాకర్‌రావు, క్లబ్ సెక్రటరీ పి.మహేశ్వర్, జాయింట్ సెక్రటరీ పి.పవన్‌కుమార్, కల్చరల్ సెక్రటరీ పి.బాలాజీనాయుడు, స్పోర్ట్స్ సెక్రటరీ బి.నాగేశ్వరరావు, ట్రెజరర్ జి.సురేశ్, అడ్వైజర్ జి.ఆనందరావులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత అన్ని వర్గాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వాలి : ఎమ్మెల్యే




ఇల్లెందు, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అన్ని వర్గాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కోరారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మూడో మహాసభలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీ విషయంలో ఇల్లెందు నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతం కావడం వల్ల కేవలం ఎస్టీ సోదరులకు మాత్రమే అవకాశం ఉండటంతో గత అసెంబ్లీ సమావేశాల్లో చర్చిడం వలన మిగిన వర్గాల జర్నలిస్టు సోదరులకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరీ అయ్యే విధంగా పరిష్కార దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే హరిప్రియ కోరారు. ఇల్లెందు ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం, 1/70 చట్టం కారణంగా స్థల కేటాయింపు విషయంలో కొంత సమస్య ఏర్పడినప్పటికీ సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తామని ఎమ్మెల్యే హరిప్రియ భరోసా ఇచ్చారు.

# అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన మండల కేంద్రం

## శబరిమలైకి తరలివెళ్లిన మాలదారులు

కామేపల్లి, ప్రభాతవార్త:

కామేపల్లిలో అయ్యప్పల ఇరుముడి కార్యక్రమంను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.గురుస్వాములు తంగిళ్లపల్లి తిరుపతయ్య,కన్నమాల వెంకటేశ్వర్లు,కన్నమాల రాంబాబు,భాగం రామారావు,కామా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇరుముడి ఉత్స వంను చారిత్రాత్మక శివాలయంలో ఘనంగా నిర్వహించారు. 41



రోజుల దీక్షను విజయవంతంగా ముగించుకుని



శబరిమలైకి తరలివెళ్లుతున్న నేపథ్యంలో ఇరుముడి కార్యక్రమంను పండుగ వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు సాంప్రదాయబద్దంగా నగర సంకీర్తన నిర్వహించారు.దీంతో అయ్యప్ప నామస్మరణతో మండల కేంద్రం మారుమోగిపోయింది.41 రోజుల నిత్య అన్నదాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.అయ్యప్ప దీక్ష విజయవంతం పట్ల భక్త మండలి హర్షం వ్యక్తం



చేసింది.శబరిమలైకి తరలివెళ్లిన వారిలో తాత నరేష్ స్వామి,దుంపటి ఉపేందర్‌స్వామి,గుగ్గిళ రవి స్వామి,గొట్టం మురళీ స్వామి,నవీన్ స్వామి,రాజేష్ స్వామి,నిఖిల్ స్వామి,హీరాలాల్ స్వామి,మహేందర్ స్వామి తోపాటు మరో 35 మంది భక్తులు ఉన్నారు.వారికి వారి కుటుంబీకులు,బంధువులు,గ్రామస్తులు,ప్రజాప్రతి నిధులు,రాజకీయ పక్షాల శ్రేణులు సాంప్రదాయ బద్దంగా వీడ్కోల్ పలికారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*బచ్చన్నపేట, డిసెంబరు18 ప్రభాతవార్త :*

మండలంలోని పోచన్నపేట జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు అందరు కూడా ఇరవై సంవత్సరాల తరువాత ఒక్కచోట కలుసుకోవడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆనాటి చదువు నేర్పించిన గురువులనుఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గురువులు చూపించిన సన్మార్గంలోనే నడిచి ప్రస్తుతం వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతు ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు నాగభూషణం, ఐలయ్య, కిషన్, శ్రీనివాస్, నరసింహారెడ్డి, బాలకుమార్, సరస్వతి పాల్గొనగా విద్యార్థులు ఉమేష్, రవి, కరుణాకర్, భానుచందర్, జ్యోతి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమిటీహాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



*లింగాలఘణపురం, డిసెంబరు18 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలం వడిచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న కమిటీ హాల్ నిర్మాణంకోసం ఆదివారం ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జడ్పీటీసీ గుడివంశీ ధర్‌రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృ త్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లతుందని, ఈ ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అలాగే మహిళా సంక్షేమంకోసం ఎంతగానో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్నహస్తం అందించిన కుందూరు



*కొడకండ్ల, డిసెంబరు18 ప్రభాతవార్త :*

కొడకండ్ల వచ్చే మార్గమధ్యంలో బయ్యన్నవాగు బ్రిడ్జి మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు రాయపర్తి మండలం జగన్నాథపల్లి కొత్త తండాకు చెందిన



భార్యభర్తలు గుగులోతు బూలి, బిక్య ద్విచక్రవాహనంపై నుంచి పడిపోవడంతో భార్యభర్తలకు తీవ్రగాయాలై బాధపడుతుండగా అటుగా వెళ్లు తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంక టేశ్వర్‌రెడ్డి వెంటనే స్పందించి వారికి వైద్య చికిత్సకోసం హన్మకొండకు తరలించారు. ఇదే మూల మలుపు వద్ద ఇంతకు ముందుకూడా పలువురు ప్రమాదవశాత్తు పడి గాయాల పాలయ్యారని, ఇలాంట సంఘట నలు మరలా పునరావృతం కాకుండా మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయమని ఏఈతో మాట్లాడినట్లు తెలిపారు.

## పదవులు శాశ్వతం కాదు



*అన్నపురెడ్డిపల్లి, డిశంబరు 17, ప్రభాతవార్త*

రాజకీయాలలో పదవులు శాశ్వతం కాదని, ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చుతూమంచి నాయకునిగా ఉంటే పదవులే తమను వెతుక్కుంటూ వస్తాయని మండల కాంగ్రేస్ అధ్యక్షులు వనమా గాంధీఅన్నారు. మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో బిసి సెల్ అధ్యక్షులు దావా రామయ్య స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది నాయకులు పార్టీని నష్టపరిచే విధంగా భద్రాచలం యమ్మెల్యే పొదెం వీరయ్యపై చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. పని చేసేవారిని పార్టీ గుర్తిస్తుందని, పదవులుఎవరికీ శాశ్వతం కాదని, పార్టీ బలోపేతానికి వర్గాలకు అతీతంగా అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపుకుకృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రసాద్, యస్సీ సెల్ అధ్యక్షులు జమలయ్య,నాయకులు గోళ్ళ ముత్తయ్య, చెన్నారావు, ఇనగంటి ప్రసాద్, వీరబోయిన పుల్లారావు, ఉపేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీశ్రీరామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్ర



*జనగామ టౌన్, డిసెంబరు18 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలో శ్రీశ్రీరామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్రను కార్యక్రమ నిర్వాహకులు శ్రీమహాశృంగదాస్ ప్రభు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం సాయంత్రం జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు శ్రీశ్రీ రామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ రథయాత్ర కార్యక్రమం సమాజంలో భగవంతునిపై భక్తిభావం పెరిగి సమాజంలో సత్ప్రవర్తన పెరగాలనే ఉద్దేశంతో ఇస్కాన్ కూకట్‌పల్లి ఆధ్వర్యంలో జరిగింది. ఈ రథయాత్ర కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన హరేకృష్ణ మహామంత్రం సంకీర్తనలు చేయుచు భక్తిభావంలో పరవశించిపోయారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణమాచార్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, వీహెచ్‌పీ కార్యవర్గ సభ్యులు బచ్చు బాలరాజు, బజాజ్‌తో పాటు పట్టణ ముఖ్యప్రముఖులు ు పాల్గొన్నారు.

## శ్రీనాగులమ్మ దేవత విగ్రహప్రతిష్ఠ

*కొడకండ్ల, డిసెంబరు18 ప్రభాతవార్త :*



ప్రజలందరు భక్తిమార్గంలో నడిచినప్పుడే సమాజశాంతికి దోహద పడుతుందని డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాగులమ్మ దేవాలయంలో శ్రీనాగులమ్మ దేవత విగ్రహం ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త సింగారం చంద్రాయ్య నిర్వహణలో స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ ఆధ్వర్యంలో నాగులమ్మ విగ్రహం ఆలయంలో ప్రతిష్ఠించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నాగులమ్మ ఆలయ ఏర్పాటు, విగ్రహ ప్రతిష్టాపనతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పేరం రాము, రామోజీ, పట్టణ అధ్యక్షులు వెంకటనారాయణ, మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.నజీర్, పూజారులు గౌతమ్‌సిద్దాంతి, సోమేశ్వర శర్మ, మండల యూత్ అధ్యక్షులు సతీష్, ఉపసర్పంచ్ రమేష్, ఎ డి.సోమయ్య, ధర్మేందర్, గురుమూర్తి, కుమార్ పాల్గొన్నారు.




## యువజన అధ్యక్షుడిగా నాగబాబు



*దమ్మపేట రూరల్ ,డిశంబర్18 ప్రభాతవార్త :*

వైయస్సార్‌టిపి వ్యవస్థాపక అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ ఏర్పాటు చేసిన వైయస్సార్‌టిపి అశ్వారావుపేట నియోజకవర్గ యువజన అధ్యక్షుడిగా మండలానికి చెందిన బుద్దా నాగబాబు ని నియమిస్తున్నట్లు ఉత్తర్వులు అందినట్లు ఆదివారం ఆయన తెలిపారు.భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం ఆధ్వర్యంలో కొంతమంది యువకులు షర్మిలమ్మను కలిసినట్లు పేర్కొన్నారు. గతంలో వైయస్సార్ అభిమానిగా పార్టీకి సేవలు అందించిన నేపథ్యంలో నాగబాబు పేరుని ఖరారు చేసినట్లు సోయం తెలిపారు. రాబోయే ఎన్నికల్లో యువత పాత్ర ఎంతో అవసరం ఉన్నందున ప్రతి నియోజక వర్గ కేంద్రంలో అన్ని విభాగాలకు నాయకులను నియమించే పనిలో సోయం నిమగ్నమయ్యారు. ఇప్పటికే షర్మిలమ్మతో పలు జిల్లాల్లో పాదయాత్రలో పాల్గొన్న సోయం కు అశ్వారావుపేట నియోజకవర్గానికి దాదాపుగా టిక్కెట్ ఖరారు అవుతున్న క్రమంలో నిత్యం కార్యకర్తలను కలుస్తూ, పార్టీని బలోపేతం చేస్తున్నట్లు అభిమానులు తెలిపారు. ఈ సందర్భంగా యువజన అధ్యక్షుడిగా నియమించడం పట్ల షర్మిలమ్మకు, జిల్లా నాయకులకు, పార్టీ అభిమానులకు ,తదితరులకు నాగబాబు అభినందనలు తెలిపారు.

## నేడు బొడ్రాయి ప్రతిష్ట



*దమ్మపేట రూరల్ ,డిశంబర్18 ప్రభాతవార్త :*

మారుమూల పల్లె గ్రామంలో గిరిజనులు బొడ్రాయి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో మండలంలోని పాకలగూడెం లో గ్రామస్థుల క్షేమం కోసం బొడ్రాయిని, ముత్యాలమ్మ తల్లి, సీతారామాంజనేయ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్రార్యక్రమాలను ప్రముఖ వేదపండితులు కౌతా సూర్యనారాయణ శాస్త్రి (సూరిబాబు) చేతులమీదుగా నడిపిస్తున్నారు. ప్రతి రోజు ప్రత్యేకపూజలు నిర్వహిస్తూ సోమవారం హోమాలు, యజ్ఞాలు నిర్వహించిన అనంతరం బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని కమిటీ పేర్కొన్నారు. అదే రోజు మధ్యాహ్నం నుండి మహా అన్నదానం కార్యక్రమ నిర్వహణకు భక్తులు తరలిరావాలని కోరారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

*దమ్మపేట రూరల్ ,డిశంబర్18 ప్రభాతవార్త :*

స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను ప్రారంబించి నేటికి వారం రోజులు కావొస్తుందని, భక్తులు అధిక సంక్యలో పాల్గొని ఆలయఅభివృద్ధికి సహకరించాలని కమిటీ నిర్వాహకులు కోరారు. ప్రతి రోజు వేణుగోపాల స్వామి వారు గ్రామంలో ఊరేగింపు సేవతో వీధులలో పయనిస్తున్నారన్నారు.ప్రతి నిత్యం పూజలందుకుంటున్న సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం, కుంకుమార్చనలు, హోమాలు, తదితర కార్యక్రమాలు గ్రామస్థుల సహకారంతో జరుగుతున్నాయని, వేదపండితులు చామర్తి విజయమారుతి శర్మ చే సుదర్శన హోమం నిర్వహించబడుచున్నదని, పాల్గొనే భక్తులు కమిటీ వారిని సప్రదించాలని కమిటీ నిర్వాహకులు కోరారు.

# గ్రామాల్లో చెక్కుచెదరని టిడిపి: రాష్ట్రఇంచార్జి సాంబశివరావు

కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 18

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీకి ఆదరణ చెక్కుచెదరలేదని ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జి సాంబశివరావు అన్నారు. సింగరేణి మండలం కారేపల్లిలో ఆదివారం జిల్లా టిడిపి నాయకులు మండెపూడి శ్రీనివాసరావు ఇంటివద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈనెల 21న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగసభకు సంబంధించి గ్రామాల వారిగా నిర్వహించాల్సిన బాధ్యతలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారరధాన్ని ఆయన ప్రారంభించారు, అనంతరం ఆయన మండెపూడి శ్రీనివాసరావుతో కలసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెదెపాకు ప్రజలు బ్రహ్మరధం పడతారని ఆశాభావం వ్యక్తం చేసారు. తెదెపా పాలనలోనే ఈ ప్రాంతంలో బారీగా అభివృద్ది పనులు జరిగాయని చెప్పారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలంలో కరకట్ట నిర్మాణం చపట్టడం వల్లనే ఇటీవల బారీగా గోదావరి పొంగినా ప్రజలను కాపాడగలిగారన్నారు. రాజకీయ పరంగా ప్రస్తుత పరిస్థితుల్లో తెదెపా ఉండాలనే భావనలో ప్రజలు ఉన్నట్లు చెప్పారు. గత పాలనలోనే సాధించిన అభివృద్ది తప్ప నేడు ఏ మాత్రం లేదన్నారు. ప్రస్తుతం తెలంగాణాలో పాలక ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు ఖమ్మంలో జరిగే బహిరంగసభకు తెదెపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హాజరు అవుతారన్నారు. పార్టీకి కార్యర్తలే అండగా నిలబడి నేటికి తెలంగాణలో టిడిపి బలంగా ఉందని రుజువుచేసారన్నారు. బహిరంగసభకు ప్రజలను బారీగా తరలించి విజయవంతం చేయాలని నేతలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలూరి రామారావు, కోటాచారి, కంచి రమేష్‌నాయుడు, దూదిపాళ భాస్కర్‌రావు, యాకూబ్, గంగరబోయిన శ్రీనివాస్, మంగీలాల్, చిన్ని శ్రీనివాస్, అబ్బయ్య, చిర్రా భద్రయ్య, ఉన్నం నాగేశ్వరరావు, ఎస్‌కె బందెల్లి, రాంబాబు, చెరుకూరి రామారావు, సైదయ్య, నాగేష్, అలెం వెంకన్న రామకృష్ణ, కొండలరావు, ఆళ్ల సత్యనారాయణ, మధుసూధన్, పెద్దమ్మ సత్యం, మోహన్‌రావు పాల్గొన్నారు.








## రేపు క్రిస్మస్ కిట్ల పంపిణీ

కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 18

కారేపల్లిలో గల వైఎస్ఎన్ గార్డెన్‌లో మంగళవారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్‌చే ప్రభుత్వం అందజేసే క్రిస్మస్ కానుక కిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పి మధుసూధన్‌రావు తెలిపారు. మండలంలోని వివిధ చర్చిలలో ఉంటున్న పాస్టర్లకు ప్రభుత్వం అందజేసే సుమారు 70కి పైగా క్రిస్మస్ కానుకను అందజేయనున్నట్లు చెప్పారు. వివిధ పాస్టర్లు వైఎస్ఎన్ గార్డెన్‌కు హాజరుకావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిసిసి మండల అధ్యక్షులు పి ప్రసాద్, కార్యదర్శి సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

## బోడేపూడి కళానిలయం వైద్యశిబిరం విజయవంతం

వైరా,డిసెంబర్18,ప్రభాతవార్త:

వైరా బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్యశిబిరాన్ని 90వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు,డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించారు. బోడేపూడి వైద్యశిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను వంద రూపాయలకు అందిస్తున్నారు. సుమారు 800 మంది రోగులు బోడేపూడి వైద్యశిబిరం ద్వారా ప్రతి నెలా వైద్యసేవలను పొందుతున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. శీతాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె,కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు తగినంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యశిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, బొంతు సమత, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, అనుమోలు రామారావు, కంభంపాటి సత్యనారాయణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి, శీలం నారాయణరెడినడ, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.



## గోవిందు తండాలో మినరల్ వాటర్ ప్లాంటు పనులు ప్రారంభం



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 18

సింగరేణి మండలం మాదారం పంచాయతీ గోవిందుతండాలో ఆదివారం విఎస్‌పి డోల్మైట్ మైన్స్ సహకారంతో ఏర్పాటుచేస్తున్న మినరల్ వాటర్ ప్లాంటు పనులను మాదారం సర్పంచ అజ్మీర నరేష్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఎస్‌పి , సిఎస్ఆర్ నిదుల ద్వారా రూ. 5లక్షల వ్యయంతో వాటర్ పా ్లంటును ఏర్పాటుచేసి స్వచ్ఛమైన నీరు అందించేందుకు సహకరిస్తున్న మైన్స్ యాజమాన్యానికి పంచాయతీ పాలకవర్గం ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. మాదారం పంచాయతీలోని మైన్స్ ప్రభావిత గ్రామాలకు పూర్తి సహాయ సహకారాలను అందించి మౌలిక సదుపాయాలను యాజమాన్యం కల్పించాలన్నారు. ప్రధానంగా అంతర రహదారులలో సోలార్ లైట్ల ఏర్పాటుకు యాజమాన్యం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లాలు నాయక్, గ్రామస్తులు పాపా నాయక్, గోవింద కోటేష్ నాయక్, కృష్ణ నాయక్, ప్రసాద్, వీరునాయక్ , వెంకన్న పాల్గొన్నారు.

## 21న జరిగే టిడిపి బహిరంగ సభను జయప్రదం చేయండి



వైరా,డిశెంబర్18,ప్రభాతవార్త:

ఈ నెల21న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే తెలుగుదేశం పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు చెరుకూరి చలపతిరావు అన్నారు. ఈ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విచ్చేస్తున్నారని అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆదివారం టౌన్ ప్రెసిడెంట్ కిలారు సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ప్రచార వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సమావేశంలో మందడపు మధుసూదన్‌రావు, మోత్కూరు వెంకటేశ్వరరావు,చిట్యాల పుల్లయ్య, అర్జున్‌రావు, కృష్ణప్రసాద్, అమరనేని మురళి, వావా నారాయణ, కందిమల్ల శ్రీను, బొల్లేపల్లి శ్రీను, హరి రమేష్, మేదరమెట్ల పూర్ణచంద్రరావు, వాసు, బందారు శ్రీను, తూనాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## భానుప్రసాద్ దశదిన కర్మ



వైరా,డిశెంబర్18,ప్రభాతవార్త:

వైరా మండలం ఖానాపురం గ్రామంలో కురుగుంట్ల శ్రీనివాసరావు తనయుడు కురుగుంట్ల భానుప్రసాద్ దశదిన కర్మకు పలువురు సిపిఎం నాయకులు హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం నాయకులు భూక్యా వీరభద్రం, మల్లెంపాటి వీరభద్రం, పారుపల్లి కృష్ణారావు, సుంకర సుధాకర్, తోటనాగేశ్వరరావు, బాజోజు రమణ, గుడిమెట్ల మోహన్‌రావు, బోడపట్ల రవీందర్, విద్యాసాగరం, మాజీ ఎంపిపి బొంతు సమత, మహిళా సంఘం నాయకురాళ్ళు గుడిమెట్ల రజిత, తోట కృష్ణవేణి, జెర్రిపోతుల పుష్పరాజ్యం, సిఐటియు నాయకులు రామారావు, రైతు సంఘం నాయకులు పైడిపల్లి సాంబ, యనమద్ది రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకకులు గుమ్మా నర్సింహారావు తదితరులు ఉన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మదన్‌లాల్



వైరా,డిశెంబర్18,ప్రభాతవార్త:

వైరా మండలం సిరిపురం గ్రామంలో శెట్టిపల్లి శ్రీనివాసరావు, శాంతి దంపతుల కుమారుడు వివాహ రెసెప్షన్ కార్యక్రమానికి వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ హాజరై నూతన దంపతులైన శెట్టిపల్లి సూరజ్, శ్రీనిజ దంపతులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, నల్లబోలు వెంకటరెడ్డి, పాముల వెంకటేశ్వర్లు, కారుకొండ బోస్, వల్లెపు రాము, నాగరాజు, కొమ్ము సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న ఎవోను సస్పెండ్ చేయాలి

మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 18 ప్రభాతవార్త

నల ్లగొండ గిరిజన సంక్షేమ కార్యాలయంలో ఎవోగా విధులు నిర ్వహిసు ్తన్న జాఫర్ కలెక ్టర్ కార్యాలయంలో అవినీతి అక్రమాలకు పాల ్పడుతున్నారని, తక్షణమే అతనిని సస ్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు మూడావత్ జగన్‌నాయక్ అన్నారు. ఆదివారం మాట్లా ్డుతూ జిల్లా ్ల వ్యాప ్తంగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ ్బందులు పడుతున్నారన్నారు. గిరిజన ఆశ్రమపాఠశాలలో ఎలాంటి ప్రభుత ్వ నిబంధనలు పాటించకుండా విద్యావాలంటీర ్లను నియమించడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అకాష్, అకిల్, రాఖీ, తరుణ్, కారీ ్క్, శ్రీను, మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర

*పెనుబల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 13 మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు రూ. 13,01,508/-లు విలువగల కళ్యాణలక్ష్మి చెక్కులను, 36 మంది లబ్దిదారులకు రూ. 18,12,000/-లు విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేశారు. ఆదివారం మండల పరిధిలోని సప్తపది ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర సిఫారసు మేరకు హాస్పటల్లో ఖర్చుల తాలూకా బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులతో పాటు నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్ళిళ్ళకు రాష్ట్ర ప్రభుత్వ పెళ్ళి కానుకగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, చెక్కుతో పాటు ఎమ్మెల్యే సండ్ర తన సొంత ఖర్చుతో పెళ్ళి కుమార్తెకు పెళ్ళి కానుకగా అందించే చీరను బహుకరించారు.

***ఎమ్మెల్యే సండ్రకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్‌లు...***



నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణ మంజూరు పట్ల ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు మండల పరిధిలోని సర్పంచ్‌లు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన పదకొండు గ్రామపంచాయతీలకు నూతన గ్రామపంచాయితీ భవనాలను మంజూరు చేయించినందుకు గాను ఆయా గ్రామపంచాయితీల సర్పంచ్‌లు ఎమ్మెల్యే సండ్రకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిపి లక్కినేని అలైఖ్య, తహశీల్దార్ రమాదేవి, సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, పెనుబల్లి మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపిపి సలహాదారు లక్కినేని వినీల్‌బాబు, ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, సొసైటి చైర్మన్ చింతనిప్పు సత్యం, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు

*సత్తుపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, గణేష్ దంపతుల కుమార్తె వసంత శ్రావణ్ వివాహ వేడుకల్లో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌లు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా టీఆర్‌ఎస్ నాయకులు డా. మట్టా దయానంద్, ఖమ్మంజిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే పట్టణంలోని మార్వాతు మధుసుధన్‌రావు, సీతారత్నం దంపతులు కుమార్తె సంధ్య శ్రీకాంత్‌ల నిశ్చితార్థ వేడుకలు ఆదివారం కిరాణా మర్చంట్ పంక్షన్ హాలులో నిర్వహించడం జరిగింది. ఈ వేడుకకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని కాబోయే వధూ వరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే సండ్ర వెంట మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, నాయకులు మేకల నర్సింహారావు, పుచ్చ వెంకటేశ్వరరావు, అక్షింతల చంటి, మహదేవ మధు తదితరులున్నారు. వేంసూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన అబు దాసరి శ్రీనివాసరావు మణికంఠ వివాహ వేడుకకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. అలాగే మండల పరిధిలోని లింగపాలెం మాజీ సర్పంచ్ రాయల చెన్నారావు కృష్ణ కుమారి దంపతుల కుమారుడు రాఘవేంద్ర,త్రివేణిల వివాహ నిశ్చితార్థ వేడుకలు గంగారంలోని వాసు గార్డెన్ పంక్షన్ హాలులో జరిగింది. కందుకూరి గ్రామానికి చెందిన మద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమారుడు సాయిరామ్ రెడ్డి, రాయుడు పాలెం సర్పంచ్ మేడా వెంకటేశ్వరరావు కుమార్తె ప్రసన్న వాణితో జరిగిన వివాహ వేడుక కార్యక్రమానికి, అదే గ్రామానికి చెందిన మట్టా శ్రీనివాసరావు కుమారుడు వివాహ వేడుకలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూరులను ఆశీర్వదించారు. వీరితో పాటు గ్రామ ఉప సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు (నాని), దేవాలయ చైర్మన్ రాయల సత్యనారాయణ ,, గ్రామ నాయకులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, బండి జగదీష్ రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొని వ ధూవరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వెంట మందపాటి శ్రీనివాసరెడ్డి, వేంసూరు ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు రామకేశవరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు తాటి చర్ల సత్యనారాయణ, ఏపీవో శ్రీనివాసరావు, జగిత్యాల గ్రామీణ బ్యాంకు మేనేజర్ అప్పావులు పాల్గొని నూతన వధూరులను ఆశీర్వదించారు.





## శ్రీ కృష్ణ మందిరంలో ఎమ్మెల్యే సండ్ర పూజలు

*సత్తుపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని జవహర్ నగర్ నందుగల శ్రీ కృష్ణ మందిరంలో శ్రీ కృష్ణ పరమాత్మ నూతన దేవాలయ నిర్మాణ, పుణ ప్రతిష్ట కార్యక్రమాలు ఆదివారం వేద మంత్రోశ్చరణల మధ్య నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో పాటు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్ మట్టా ప్రసాద్, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోదూరి సుజాత, కౌన్సిలర్‌లు అద్దంకి అనీల్, గ్రామ ప్రముఖులు, దేవుళ్ల శ్రీను కొర్రా బాలాజీ, వెంకట్రావు, గుంజా వెంకటేశ్వరరావు, మిద్దె రామకృష్ణ, శైలజ, గౌరి తదితరులు పాల్గొన్నారు.



## వివాహ మహోత్సవానికి హాజరైన రవీందర్

*కేతేపల్లి,18,డిసెంబర్,ప్రభాతవార్త:*

కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామంలో గుండెబోయిన చినవీరయ్య వివాహమహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ హాజరై వధూవరులనుఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బచ్చయ్య యాదవ్,జగన్‌యాదవ్, మట్టపల్లి వీరయ్య,గడ్డం లచ్చయ్య,ఏసుదాసు,కొత్తపల్లి గోపి,లింగయ్యయాదవ్, పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేయాలి

*త్రిపురారం, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం 19వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు అంకెపాక సైదులు అన్నారు.ఈనెల 19, 20 తేదీల్లో కట్టంగూర్‌లో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దైద శ్రీను, వల్లపు వెంకటయ్య, అంకెపాక వెంకన్న, సోమమ్మ, నవనీత,

## భూక్య కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర



*పెనుబల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ భుక్య పంతులి కుటుంబాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం పరామర్శించారు. భూక్య పంతులి భర్త చందానాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిపి లక్కినేని అలైఖ్య, తహశీల్దార్ రమాదేవి, సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, పెనుబల్లి మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపిపి సలహాదారు లక్కినేని వినీల్‌బాబు, ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, సొసైటి చైర్మన్ చింతనిప్పు సత్యం, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సోదరుడు మృతి



*సత్తుపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు సోదరుడు కొత్తూరు నర్సింహారావు (55) ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వారి స్వగృహానికి వెళ్లి పార్థీవ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే మమతా కళాశాలల డైరెక్టర్ కొత్తూరు ప్రభావకర్‌రావు, స్వచ్ఛంధ సంస్థల చైర్మన్ చిత్తులూరి ప్రసాద్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, బీఆర్‌ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్స్ మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, అద్దంకి అనీల్ తదితరులు పాల్గొని పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*కేతేపల్లి,18,డిసెంబర్,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వంరైతులకు ఇచ్చిన హామిలు నెరవేర్చాలని,,ధరణి పోర్టల్ రద్దు చేయాలని బిజెపి కిసాన్‌మోర్చా జాతీయ నాయకులు, కేరళరాష్ట్ర కిసాన్‌మోర్చా ఇన్చార్జ్ గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం పార్టీ మండల అధ్యక్షులు గోపి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మదుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ రైతులకు లక్షరూపాయలరుణమాఫి,ఉచిత ఎరువులు ఇస్తానని ఇచ్చిన హామిలు నెరవేర్చాలని అన్నారు. అదేవిదంగా ధరణి రద్దు చేయాలని,ఫసల్ భీమా ,ఆయుష్మాన్ పథకాలుతెలంగాణలో అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.వడ్లకు కేంద్రం ఇస్తున్న 2060రూపాయలతో పాటు అదనంగా 5వందలు ఇవ్వాలని, రైతుబంధు కౌలు రైతులకు కూడా ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశంలో గుడుగుండ్ల సాయన్న, యానాల శ్రీనివాస్‌రెడ్డి, చెరుకు రోశయ్య, పిట్టల వెంకట్, పాల్గొన్నారు.

## కన్నుల పండుగలా బంజార క్రిస్మస్ వేడుకలు

### - దివ్యాంగులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

ప్రతి సంవత్సరం డిసెంబర్ 1 నుండి 25 వరకు క్రిస్మస్ వేడుకలను ఆయా చర్చిలలో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఈ క్రమంలోనే ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో శనిగపురం మేరీమాత (ఏసుగుట్ట) చర్చి ఫాదర్ పీటర్ ఆధ్వర్యంలో బంజార క్రిస్మస్ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఖాజీపేట ఫాతిమా పీఠాధిపతి ఉడుముల బాలలు హాజరై బంజార క్రిస్మస్ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దివ్యాంగులకు ఆర్థిక సాయం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కొన్ని సంవత్సరాలుగా



క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ ప్రత్యేక నిధులను కేటాయించి నిరుపేదలైన భక్తులకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పండుగ సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా విచారణ గురువు ఫాదర్ సైమాన్, ఫాతిమా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా జ్యోతి, వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్ నాయక్, ఫాదర్లు సబాస్టిన్, ప్రకాష్, శ్రావణ్ కుమార్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది

### - మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

*మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

ప్రతిరోజు ఉదయం వాకింగ్ చేయడం వల్ల శారీరక సామర్థ్యం, రోగనిరోధక శక్తి పెరుగడంతో పాటు మానసిక ఒత్తిడిని జయించవచ్చని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకింగ్ చేయడం వల్ల ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని, మధుమేహం, గుండె జబ్బులు రాకుండా కాపాడు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ దేవిరెడ్డి, సంఘ కార్యదర్శి సోమ గోవర్ధన్, కోశాధికారి సాధు మహిపాల్ రెడ్డి, నాయకులు నల్లు సుధాకర్ రెడ్డి, పాలబిందెల మల్లయ్య, కారబోయిన శ్రీనివాస్, తండ సదానందం, దాసరి ప్రసాద్, మంగళంపల్లి కన్న, అశోక్, తెల్లబోయిన లక్ష్మయ్య, తప్పెట్ల వెంకన్న, నక్క నాగార్జున, శేఖర్, మార్కండేయులు, ఎర్రబెల్లి కుమార్, దామోదర శర్మ, బాలక్రిష్ణ, శ్యాంకుమార్, పాల్గొన్నారు.



## మహిళల హక్కులు పోరాటాల ద్వారానే సాధ్యం

### - ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి. సంధ్య

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

సమాజంలో మహిళలపై జరుగుతున్న అనేక సంఘటనలతో పాటు హక్కుల సాధన కోసం పోరాటాలే మార్గమని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి. సంధ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనవరి 28, 29 ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మహిళల హక్కుల పరిరక్షణ కోసం, కుల వర్గ జాతి వివక్షత కొరకు నిరంతరం పోరాడాలన్నారు. రాష్ట్రంలో బలమైన మహిళా సంఘంగా గుర్తింపు పొందిన ప్రగతిశీల మహిళా సంఘం అని, నిర్మాణ మహా సభలను జరుపుకోవడమన్నారు. ఆకాశంలో సగం, సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు హక్కు కల్పించాలని డిమాండు చేశారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. సుభద్ర, నిర్మల, సరళ, ఊకె పద్మ, నాగబోయిన నర్సక్క, జాడ ఐలమ్మ, రాములమ్మ, కల్పన, చిన్నం లక్ష్మి, పొన్నం రమ, బట్టు బిన్నమ్మ, భద్రక్క, కోటమ్మ, నాగవాణి, శారాద, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, కొమిరె ఉప్పలయ్య, రాచకొండ ఉపేందర్, విష్ణువర్ధన్, విద్యాసాగర్, ఎస్‌కె, మీర, సువర్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మురళికృష్ణ, శ్రీశైలం, బోనగిరి మధు, విజయ్, సంపత్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

## అసౌకర్యాల నడుమ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలు

### - క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

*మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని క్రీడాకారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగంలో క్రీడా రంగానికి ప్రత్యేక విభాగం ఉంటుందని ఎంతోమందికి ఉద్యోగావకాశాలు కూడా రావడం జరిగిందన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని అందుకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, అసోసియేషన్ అధ్యక్షులు స్టాన్లీ జోన్స్, కార్యదర్శి సారంగపాణి, జాయింట్ సెక్రటరీ బాస నాగమణి, ఉపాధ్యక్షులు పైండ్ల సుదర్శన్, చిదిరాల శరత్, శివ, భద్రం, క్రీడాకారులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కనీస మద్దతుపై పార్లమెంటులో చట్టం తేవాలి

### - అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

రైతాంగం పండించిన పంటలన్నింటికీ స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి పార్లమెంటులో వెంటనే చట్టం చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఈ నెల 20 నుండి 27 వరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో నిర్వహించే ఆందోళనకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో కనీస మద్దతు ధర చట్టం తెచ్చి రైతాంగానికి పంట రుణ మాఫీని అమలు చేయాలని 60 సం॥లు దాటిన రైతులకు వృద్ధాప్య ఫించన్ 5 వేలు ఇవ్వాలన్నారు. పోడు భూములకు పట్టాలిస్తానన్న ముఖ్యమంత్రి హామీని అములు కాలేదని, వెంటనే పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు ముంజంపల్లి వీరన్న, నాయకులు



కుమార్, నరేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయండి



*నేలకొండపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:*

ఈ నెల 21వ తేదీన ఖమ్మం నగరంకు విచ్చేయుచున్న టిడిపి అధినేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, పాలేరు నియోజకవర్గం ఇంఛార్జ్ భానుప్రసాద్ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు టిడిపి మండల, గ్రామశాఖల అధ్యక్ష,కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి భానుప్రసాదు మాట్లాడుతూ గ్రామాలలో టిడిపి పార్టీని బలోపేతం చేసేందుకు టిడిపి శ్రేణులు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ నెల 21వ తేదీన నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్న ఖమ్మం బహిరంగసభకు వేలాదిగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, ప్రధాన కార్యదర్శి నలమాసు మల్లయ్య, టిడిపి రాష్ట్ర, జిల్లా నాయకులు నూక హనుమంతరావు, కుక్కల ఆనందరావు, కారంగుల వీరబాబు, కోనేరు కిశోర్, పావులూరి వెంకటేశ్వరరావు, గడిపూడి వెంకటేశ్వరరావు, శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేటు లేని వాహనాలపై నిఘా

### - ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి: డిఎస్పి

*మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

ప్రతి రోజు నెంబర్ ప్లేటు లేని వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయడం జరుగుతుందని డిఎస్పీ పంతాటి సదయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో నెంబర్ లేని వాహనాల మీద కొందరు నేరస్తులు తిరుగుతూ నేరాలు చేస్తూ తప్పించుకుం టున్నారని ఇలాంటి నేరాలను అరికట్టడానికి ఈ నెలాఖరు దాకా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నెంబరు లేని వాహనాన్ని జప్తు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తీసుకురావాలని నెంబరు ప్లేటు రాయించి వదిలిపెట్టాలన్నారు. ఇదంతా ఒకరిద్దరి బాధ్యత కాదని వాహనాల తనిఖీలో భాగంగా మాత్రమే ఇలాంటి కార్యక్రమం చేపట్టడం జరుగు తుందని, హోంగార్డు స్థాయి నుండి డిఎస్పీ స్థాయి వరకు అందరూ ప్రత్యేకంగా పాల్గొం టారని తెలిపారు. 2023 సంవత్సరంలో మహ బూబా బాద్ డివిజన్‌లో నెంబరు ప్లేటు లేని వాహనాలు ఉండ కూడద న్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించి తమ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లకుండా చూసుకోవాలన్నారు.



# నేడు భద్రాద్రి స్వచ్ఛందబంద్

## -అఖిలపక్షం పిలుపు




**భద్రాచలం,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 45కు నిరసనగా భద్రాచలం పట్టణం నేడు స్వచ్ఛంద బంద్‌కు పూనుకుంది. భద్రాచలంను మూడు ముక్కలుగా విడకొట్టవద్దని, ఒకే భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీగానే పరిగణించాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు. ఈ మేరకు అఖిలపక్షం కూడా జీవో నెంబర్ 45ను తీవ్రంగా ఖండిస్తుంది. కాంగ్రెస్, సీపీఐ, సీపీయం,బిజేపీల ఆధ్వర్యంలో నేడు భద్రాద్రి స్వచ్ఛందబంద్‌కై పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర విభజనలో 5 పంచాయతీలు ఆంధ్రలో విలీనం అయ్యాయని, అవి ఇప్పటివరకు ఎన్ని పోరాటాలు చేసిన మళ్ళీ తెలంగాణలో విలీనం చేయలేని రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ భద్రాచలంను ముక్కలు చేసి కక్ష్య సాధింపు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం ప్రజలు మేజర్ ఉమ్మడి గ్రామపంచాయతీగానే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలు విరుద్ధంగా భద్రాచలం కేంద్రాన్ని మూడు ముక్కలు చేయటం సరికాదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్.45ని తక్షణమే ఉపసంహరించుకొని భద్రాచలంను యదాతదంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. విభజనను నిరసిస్తూ సోమవారం జరిగే భద్రాచలం బంద్‌కు పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, సీపీయం, బిజేపీ నాయకులు అన్నారు.



# ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# గొడవలు, అల్లర్లకు పాల్పడితే రౌడీషీట్ నమోదు చేస్తాం

## - కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:** పట్టణంలో ఎవరైనా గొడవలు, అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు, రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు అన్నారు. శనివారం కొత్తగూడెం బస్టాండ్‌లో జరిగిన గొడవపై ఆయన వివరాలు వెల్లడించారు. శనివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో హౌసింగ్‌బోర్డు రాందాస్‌తండాకు చెందిన మాలోత్ సంతోష్‌కుమార్, భూక్యా సందీప్‌కుమార్, మాలోత్ సాయిప్రకాష్, సర్వారం గోపాతండాకు చెందిన బానోత్ చరణ్ అనే నలుగురు యువకులు మద్యాహ్నం సమయంలో తమ స్నేహితుడి పుట్టిన రోజు సందర్భంగా నవభారత్ వెళ్లి మద్యం సేవించి కొత్తగూడెం వచ్చి చుంచుపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్దకు వెళ్లగా అక్కడ కొంతమంది విద్యార్థులు నిలబడి ఉండగా భూక్యా సందీప్‌కుమార్ అనే వ్యక్తి తాగిన మైకంలో వారిని అక్కడెందుకు నిలబడి ఉన్నారని అకారణంగా గొడవపడ్డాడు. దీంతో విద్యార్థులు అక్కడి నుంచి బస్టాండ్ వైపు వెళ్లిపోయారు. అనంతరం సంతోష్‌కుమార్ తన చెల్లెలిని రిసీవ్ చేసుకోవడం గురించి వీరు నలుగురు కలిసి కొత్తగూడెం బస్టాండ్‌కు వెళ్లగా అక్కడ ఇంతకు ముందు గొడవపడిన విద్యార్థులను చూసి భూక్యా సందీప్‌కుమార్, మాలోత్ సాయిప్రకాష్, బొడ్డాలు తాగిన మైకంలో మరలా వారితో గొడవ పడ్డారు. సాయికుమార్ రాయి తీసి వారిని కొట్టబోగా మాలోత్ సంతోష్‌కుమార్ గొడవ వద్దని అడ్డువెళ్లగా ఆ రాయి సంతోష్‌కుమార్ తలకు తగిలి రక్తగాయం అయింది. తాగిన మైకంలో స్నేహితుల మధ్య గొడవ జరిగిందని, సంతోష్‌కుమార్ ఫిర్యాదు మేరకు సందీప్‌కుమార్, సాయిప్రకాష్, బొడ్డాలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు చెప్పారు.



# టీయూడబ్ల్యూజే జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక

## అధ్యక్ష కార్యదర్శులుగా ఆకుతోట ఆదినారయణ, చిర్రా రవి

**ఖమ్మం ప్రభాతవార్త :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా 3వ మహాసభ ఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగింది. వేలాదిగా తరలివచ్చిన జర్నలిస్టు సమక్షంలో రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారయణ ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా ఆకుతోట ఆదినారాయణ తిరిగి మరో మారు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిర్రా రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా తోట కిరణ్, ఉపాధ్యాక్షులుగా వెన్నెబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్ ప్రశాంత్‌రెడ్డిలను ఈ కమిటీల్లో ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా వి రామకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా శెట్టి రజనీకాంత్‌ఎన్నికయ్యారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీలను ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వది ్దరాజు రవిచంద్ర, జడ్పిచైర్మన్ లింగాల కమల్‌రాజు, ఖమ్మం నగర మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మిప్రసన్న, టెన్జు రాష్ట్ర అధ్య క్షులు ఇస్మా యిల్, రా ష్ట్ర ఉపా ధ్యక్షులు మేకల కళ్యాణ్ చక్రవర్తి, రమణ కు మార్, కవిత విద్యా సం స్థల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వ రరావు, న్యూడెమొక్రసీ ప్రజాపంథా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు రంగారావు, యూనియన్ జిల్లా నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, ప్రశాంత్‌రెడ్డి, రామకృష్ణ, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలమందల జగదీశ్, తోట కిరణ్, దానకర్ణ ప్రేమ్ చంద్, వినోద్, పాల్గొన్నారు.


జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ


ప్రధాన కార్యదర్శి చిర్రా రవి


ఎలక్ట్రానిక్ జిల్లా మీడియా అధ్యక్షులు రామకృష్ణ


ఎలక్ట్రానిక్ జిల్లా మీడియా ప్రధాన కార్యదర్శి రజనీ కాంత్

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్,
కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్,
వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్
సెల్ : 8008003364
బ్యూరో చీఫ్
సెల్ : 9059102555